# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

బుధవారం 14, ఫిబ్రవరి 2024 | 16 పేజీలు




## విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయాలి

- పదవ తరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి
- విద్యార్థులకు ధైర్యాన్ని భరోసా కల్పించాలి
- విద్యార్థులను దత్తత తీసుకోవాలి

జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష



16వ పేజీలో...



## తుగ్లక్ పాలనను మరిపించిన
# కెసిఆర్ పాలన

- కెసిఆర్ దోపిడికి బలైపోయిన మేడిగడ్డ బ్యారేజీ
- ప్రాజెక్టు పేరుతో జేబులు నింపుకున్న కల్వకుంట్ల కుటుంబం

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

మంథని - ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రాన్నిన తొమ్మిదిన్నర సంవత్సరాల పాటు పాలించి కెసిఆర్ తుగ్లక్ పాలనను మరిపించాడని లక్షకోట్లు ఖర్చుచేసి కేవలం 98వేల ఎకరాలకు సాగునీరు అందించటంతో పాటు యేడాదికి వడ్డీ కరెంటు బిల్లులు రూ.25వేల కోట్లు ఖర్చుచేస్తుంటే దీనిని ఏమంటారని ప్రజల సోమ్మును ప్రాజెక్టుల పేరుతో కల్వకుంట్ల కుటుంబం జేబులు నింపుకుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మేడిగడ్డ బ్యారేజీలో జరిగిన కుంగుబాటును పగుళ్లను చూపటానికి రాష్ట్రంలోని మంత్రులను, ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను ప్రభుత్వం మేడిగడ్డ బ్యారేజిని పరిశీలించే ఏర్పాట్లు చేసింది. ఈ సందర్భంగా మేడిగడ్డ బ్యారేజీలోని పగుళ్లను కుంగుబాటును వారు పరిశీలించారు. అనంతరం ఇంఛార్జీ ఇన్ఎన్‌సి సుధాకర్‌రెడ్డి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వార ముఖ్యమంత్రి కి మంత్రులకు, ఎమ్మెల్యేలకు ప్రాజెక్టు గురించి వివరించారు

వివరాలు 2లో..




- అన్నివిదాలుగా నష్టపోయిన మంథని ప్రజలు
- రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు

## మా త్యాగాలకు విలువ లేకుండా పోయింది

మంథని - ప్రభాతవార్త : కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తిగా మంథని నియోజకవర్గంలో జరిగిందని దీనిలో భాగంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు నిర్మించారని వీటికోసం మా రైతులు వేల ఎకరాలను వదులుకోవల్సి వచ్చిందని వారి త్యాగాలకు నేడు విలువ లేకుండా పోయిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. మంగళవారం మేడిగడ్డ బ్యారేజీని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తిగా అవినీతి మయంగా జరిగిందని నిర్మాణ దశ నుండి ప్రాజెక్టు పూర్తిఅయ్యేవరకు మంథని నియోజకవర్గ ప్రజలు అన్నివిధాలుగా నష్టపోయారని ముఖ్యంగా పంటపోలాలు ఇచ్చి త్యాగం చేసిన వారి త్యాగాలు నేడు విలువ లేకుండా పోయిందని అవినీతి మయంగా నిర్మాణం చేపిన ప్రాజెక్టు 5సంవత్సరాల లోపు కూలిపోయిందన్నారు

2వ పేజీలో...





## నాథుడి లేని రానా..

- ఇస్తే వదిలిపెడుతారు.. ఇవ్వకుంటే కేసులు పెడుతారు..
- ఈఎంఐలు ఎల్లలేవుసార్.. అంటూ మొర..
- ఫలానా మున్సిపల్ కౌన్సిలర్‌ను కలవండి..
- ఇది ఆయన తీరు..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో హోంగార్డు మొదలుకుని.. డిజిపి వరకు కాకిబట్టలు అంటేనే ఆ రంగును కళ్లకు అద్దుకుని సెల్యూట్ చేస్తాం.. అందుకే ఈ రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థకు, పౌరులకు సత్సంబంధాలు ఆనాథిగా కొనసాగుతున్నాయి. ఈ సంబంధాలే.. ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థకు నిలువెత్తు దర్పణం.. హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని ఠానాలో మాత్రం అందరు ఉన్న నాథుడు లేని ఠాణాగానే విధులు నిర్వర్తిస్తున్నారు. గ్రామీణ ప్రాంత నిరుద్యోగ విద్యవంతులు ట్రాక్టర్లలో ఇసుక తీసుకువచ్చి.. ఆ పట్టణంలో, ఆ పరిసర ప్రాంతాలలో అమ్ముకుంటే ఆ సారుకు ఇచ్చేది ఇయ్యల్సిందే..

2వ పేజీలో...

# తుగ్లక్ పాలనను మరిపించిన కెసిఆర్ పాలన





మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ముఖ్యమం త్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిన విషయాన్ని నిరా ్మణ సంస్థ అయిన ఎల్అండ్‌టి వారు 2020లో అప్పటి ప్రభుత్వం దృష్టికి తీసుకవచ్చినను వరు పట్టించుకోలేదన్నారు. గత ప్రభుత్వం ఇక్కడి ఎవరిని రానీయలేదని పాకిస్తాన్ బార్డర్‌లా మార్చారన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణములో లోపంతో పాటు డిజైన్‌లో కూడలోపం ఉందని అన్నారు.ఉందని ఆనాటి ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు ప్రపంచంలోనే అత్యద్భుతమని చెప్పుకుందని మేడిగడ్డ ప్రాజెక్టు లోపలికి వెలితే మేడిపండులాగా ఉందని ఆయన అన్నారు. ప్రస్తుతం ప్రాజెక్టు ద్వార 98వేల ఎకరాలకు మాత్రమే సాగునీరు అందుతుందని ఈ ప్రాజెక్టుపైన చేసిన అప్పులకు వడ్డీ, కరెంటు బిల్లులు అన్ని కలుపుకుని సంవత్సరానికి రూ.25వేల కోట్లు ఖర్చు అవుతుందని ఇంకాప్రాజెక్టు పూర్తి స్థాయిలో కావాలంటే రూ.2.50లక్షల కోట్లు ఖర్చుచేయాల్సి వస్తుందని ఇంజినీరింగ్ అధికారులు అంచనాలు వేశారని ఆయన అన్నారు. ప్రాజెక్టు పూర్తి అవుతే 19లక్షల 63 వేల ఎకరాలకు మాత్రమే సాగునీరు అందుతుందని అంతవరకే ప్రాజెక్టు డిజైన్‌చేశారని ఆయన అన్నారు. అనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపాదించిన తుమ్మడిహెట్టి వద్ద గోదావరి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు నిరా ్మణం జరుగుతే రూ.36.250 కోట్లతో పూర్తి అయ్యేదని కేవలం కమీషన్ల కోసమే కెసిఆర్ రీడిజైన్ పేరుతో లక్షకోట్లతో ప్రాజెక్టు నిర్మాణం చేశారని దీని పేరుతో రాష్ట్ర ప్రజలసోమ్మును దోచుకు తిన్నారని ఆయన అన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టు పూర్తిగా పనికి రాకుండా పోయిందని దీనిని ఏవిధంగా మరమ్మత్తులు చేసే అవకాశం లేదని పూర్తిగా తిరిగి నిర్మాణం చేపటా ్టల్సి ఉంటుందన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టుపైన విజిలెన్సు అధికారులు పూర్తి స్తాయిలో విచారణ జరిపారని వారు తుది నివేదికను ప్రభుత్వానికి అందించిన తరువాత దోషులు ఎంతటివారైన వారిని ఉపేక్షించేది లేదన్నారు లక్షల కోట్ల ప్రజాదనాన్ని దుర్వినియోగానికి పాల్పడిన వారు దానికి భాద్యులైన వారిని ప్రజల ముందుదోషిగా నిలబెడుతామన్నారు. ప్రజల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేయటానికే తమ ప్రభుత్వం మీడియాతో పాటు ఎమ్మెల్యేలను తీసుకరావటం జరిగిందని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు వారి అవినీతి ఎక్కడ బయటపడుతుందోనని మేడిగడ్డకు రాలేదు, అసెంబ్లీకి ఎందుకు రాలేదు సాగునీటిపైన చర్చకు ఎందుకు రాలేదని నల్లగొండకు ఎందుకు పోయాడన్నారు. ప్రజల దృష్టిలో పడకుండా నల్లగొండ సభ పెట్టాడని ఆయన అన్నారు. సాగునీటిపైన తమ ప్రభుత్వం ప్రజల ముందు శ్వేత పత్రం విడుదల చేశామన్నారు. అవినీతి ఎక్కడ బయపడుతుందోనని భయంతో నల్లగొండలో కెఆర్ఎంబి పైన సభపెట్టాడని ఆయన అన్నారు. ఈ మేడిగడ్డ బ్యారేజీ సందర్శనకు ముఖ్యమంత్రితోపాటు స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు, ఇరిగేషన్‌మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్కతో పాటు పలువురు మంత్రులు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రాష్ట్ర స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# మా త్యాగాలకు విలువ లేకుండా పోయింది

మొదటి పేజీ తరువాయి

ఆనాటి పాలకులు అవినీతికి పాల్పడి ప్రజల సోమ్మును అడ్డగోలుగా దోచుకున్నారని ఆయన అన్నారు. నేడు మేడిగడ్డ బా ్యరేజీ పైనుండి కింది వరకు పగుళ్ల చూపాయిని ఇది ఏమాత్రం ఉపయోగంలోకి రాదని దీనికి భాద్యులు ఎంతటి వారైనా తమ ప్రభుత్వం ఊపేక్షించదన్నారు. బ్యారేజీ కింది బాగంలో సిమెంటు దిమ్మెలే పూర్తిగా కూలిపోయి ఇనుప రాడ్లు బయటపడ్డాయని ఆయన అన్నారు. వీటిని మరమ్మత్తులు చేయాలంటే వేల కోట్లు ఖరు ్చచేయాల్సి వస్తుందని ఆయన అన్నారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడి ్డ ప్రతిపాదించిన తుమ్మడిహెట్టి వద్ద ప్రాణహిత చెవేళ్ల ప్రాజెక్టును నిర్మాణం చేసి ఉంటే నేడు ఈ పరిస్థితి ఉండేది కాదన్నారు. విజిలెన్సు నివేదకలో గత ప్రభుత్వం అవినీతి అంతా బయటపడిందన్నారు. ప్రస్తుతం మేడిగడ్డ బ్యారేజీలోని 19,20,21,22 పిల్లర్లు పూర్తిగా డ్యామేజ్ అయ్యాయని వీటిని తొలగించి తిరిగి నిర్మాణం చేయాల్సిన పరిస్థితి ఉందని నేషనల్‌డ్యాం సెకూ ్యరిటి అధికారులు నివేదిక ఇచ్చారని ఆయన అన్నారు. మంథని నియోజకవర్గంలో నిర్మించిన కాళేశ్వం ప్రాజెక్టు ద్వార పెద్దపల్లి జిల్లా, భూపాలపల్లి జిల్లాలో ఒక్క ఎకరాకుకూడ సాగునీరు అందించచే పరిస్థితి లేదన్నారు. పూరి ్తగా మేడిగడ్డ బ్యారేజీ బీటలువారి పోయిందని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్టు పేరుతో మంథని నియోజకవర్గం నుండి ఇసుక, నీరు. ఖనిజ సంపదను అంతా గత ప్రభుత్వంలోని పాలకులు దోచుకున్నారని మంథని ప్రజల నోట్లో మట్టికొట్టారని ఆయన అన్నారు. నేడు రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు వచ్చి మేడిగడ్డ ప్రాజెక్టును సందరి ్శంచటంతో గత పాలకులు అవినీతి ప్రజల ముందు తమ ప్రభుత్వం ఉంచిందన్నారు. రాబోయే రోజుల్లో అవినీతికి పాల్పడినవారిపైన చట్టపరిధిలో చర్యలు ఉంటాయని ఆయన అన్నారు.

# ఆహ్లాదకరమైన వాతావరణం కొరకే మినీ పార్క్... ఎంపిడివో కల్పన



**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికంట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నూతనంగా నిర్మించిన మినీ పార్క్‌ను ఎంపిడివో కల్పన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడం కొరకు మా మండలంలోని పంచాయతీ కార్యదర్శులు అందరూ తమసొంత నిధులతో మినీ పార్క్ నిర్మాణం చేపట్టి కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేయడం అభినందనీయమి అన్నారు. పని ఒత్తిడి ఉన్నప్పటికి కార్యాలయ ఆవరణలో మినీ పార్క్ ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో 20 మంది కార్యదర్శులు సుమారు లక్ష రూపాయలు వెచ్చించి తమ సొంత డబ్బులతో నిర్మాణం చేశారని, వారి కృషిని అభినందించాలని ఆమె అన్నారు. కార్యాలయానికి వచ్చే ప్రజలకు పిల్లలకు పార్కులో కాసేపు కూర్చుంటే మనసు ప్రశాంతంగా ఉంటుందని, ఎంపిడివో కల్పన సూచన వరకు కార్యదర్శులు అందరూ పార్క్ నిర్మాణానికి ముందుకు రావడం జరిగిందని పంచాయతీ కార్యదర్శులు తెలిపారు.

# నాథుడి లేని ఠానా..

మొదటి పేజీ తరువాయి

లేదంటే కేసులు పెడుతారు.. ప్రశ్నిస్తే.. రెవెన్యూ, మైన్స్ శాఖకు అప్పగిస్తారు. జురుమనాలు విధిస్తారు. ఆరుమాసాలుగా ఆ ఠానా పరిధిలో జరుగుతున్న తంతు ఇది. ప్రస్తుతం ఆ ఠానాకు ఆయనే రాజు.. ఆయనే మంత్రిగా విరాజిల్లుతున్నారు. నాలుగు రోజుల క్రితం ఇసుక రవాణాను పూర్తిగా నిలుపుదల చేయడంతో.. ట్రాక్టర్ ఓనర్లు.. డ్రైవర్లు ఆ ఠానాకు వెళ్లి సార్ దండం పెడుతాం సార్.. బ్యాంకుల్లో ఈఎంఐ కట్టలేని పరిస్థితులు దాపరించాయి.. మమ్మల్ని కనకరించండి.. మండల పరిధి దాటం సార్ అని ఆ ట్రాక్టర్ డ్రైవర్లు వేడుకోవడంతో.. కాసంతగా కరిగిన ఆ అధికారి ఫలానా మున్సిపల్ కౌన్సిలర్‌ను కలవండి.. ఆ తదుపరి మాట్లాడుదాం అంటూ.. వారిని పంపించిన సంఘటన ఆ పట్టణంలో శాంతి భద్రతలను ప్రశ్నిస్తున్నది. ప్రభుత్వ పరంగా పై నుండి ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని, ఉన్నతాధికారుల ఆధేశాలు అమలు చేయడం సరైందే.. దానికి మనందరం కట్టుబడి ఉండాలి.. ఇక్కడ జరుగుతున్నది.. మరో ప్రపంచం.. అడిగిన్నంత ఇచ్చుకున్నోళ్లు.. అర్ధరాత్రి పూట రవాణా చేసుకోవచ్చు.. ఇవ్వనోళ్లు ఇవ్వకుండా ట్రాక్టర్లు వదిలేసి.. పరిపోయినోళ్లు.. ట్రాక్టర్ ఇంజన్ వదిలించుకుని కేవలం డబ్బాలను వదిలివెళ్లిన ఆ ట్రాక్టర్ డబ్బాలను తీసుకువచ్చి ఆ ఠానా పక్కన ఉన్న ఖాళీ ప్రదేశంలో రోజులుగా ఉంచుతున్నారు. ట్రాక్టర్ విడిచి పారిపోయినోళ్లపై ఒత్తిళ్లు చేసి అడిగినంత ఇస్తేనే.. వదిలిపెట్టడం లేదంటే కేసులు పెట్టడం అంత ఆ ఒక్క అధికారి పనే.. ఆ అధికారి మున్సిపల్ కౌన్సిలర్‌ను కలవమని అనడం వినడానికి సభ్యసమాజానికి విడ్డూరంగా ఉంది. ఇప్పుడు ఆ మున్సిపల్ కౌన్సిలర్‌పై సర్వత్ర ఆ పట్టణంలో చర్చ జరుగుతుంది. వార్డు సభ్యులు మొదలుకుని, పార్లమెంట్ సభ్యుని వరకు ఎవ్వరైన చట్టం ముందు మనమంత సమానమే.. ఆ అధికారి వార్డు కౌన్సిలర్‌కు ముడిపెట్టడం అన్న అంశం ఆరు మాసాలుగా ఆ ప్రాంతంలో జరుగుతున్న ఇసుక అక్రమ దందాపై సర్వత్ర చర్చ మొదలైంది. హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలో ఆ ఠానా పరిధిలో ఎన్ని దొంగతనాలు జరిగిన రికవరి కనిపించదు.. సైకిల్ మోటర్లు ఎత్తుకుపోయిన కేసులు కట్టరు.. ట్రాన్స్‌ఫార్మర్లు దొంగలించుకపోయిన దిక్కులేదు.. దేవుని గుళ్లల్లో తాళాలు పగులకొట్టిన ఏ దిక్కులేదు. అంగడిలో సెల్‌ఫోన్లు మాయమైన ఈ రోజు వరకు ఆచూకీలేదు.. ఆ అధికారి మాత్రం ఆరు మాసాలుగా ఇసుక రవాణపైననే దృష్టి సారించారు. ఆ ఠానాపై కొత్తగా వచ్చిన సబ్ డివిజన్ పోలీస్ అధికారి ఓ కన్నువేసి అక్కడ జరుగుతున్న అక్రమ ఇసుక దందాకు స్పీడ్ బ్రేకర్లు వెయ్యవల్సిన అవసరం ఎంతైన ఉందని ఆ పట్టణ ప్రజలు వేడుకుంటున్నారు.

# పదవులు నాకు కొత్త కాదు... నేను ప్రజల మనిషిని... ప్రజల కోసం పని చేస్తా

### కౌన్సిలర్ రాజ్ కుమార్ పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు..

### మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు




**జమ్మికుంట, ప్రభాత వార్త:** నేను ప్రజల మనిషినని... ప్రజల కోసం పనిచేస్తానని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. మంగళవారం జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు తన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. పోలీస్ స్టేషన్ లో ఇరువర్గాలు ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకున్నారు. అవిశ్వాసం ముగిసిన వేడి తగ్గడం లేదు. విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ నాకు పదవులు కొత్త కాదని, నాకు ఎన్నో పదవులు చేపట్టిన అనుభవం నాకు ఉందని ఆయన తెలిపారు. నా జీవితం తెరిసిన పుస్తకమని, తెల్ల కాగితం లాంటి స్వచ్ఛమైన వ్యక్తిని అని ఆయన అన్నారు. నేను చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు చేసిన అభివృద్ధి మీ కళ్ళ ముందు ఉందని, పట్టణ ప్రజలకు తెలుసు అని ఆయన అన్నారు. ఓ పెళ్ళి విందులో కావాలనే రావికంటి రాజ్ కుమార్ అనేక కౌన్సిలర్ కావాలనే నాపై ఉద్దేశ్యపూర్వకంగా కవ్వింపు చర్యలకు పాల్పడ్డాడని అన్నారు. అవిశ్వాసం సమయంలో రావికంటి రాజ్ కుమార్ నా దగ్గర ఐదు లక్షల రూపాయల డబ్బులు తీసుకుని నాకు మోసం చేశాడమని అన్నారు. నాతోనే ఉండి నా దగ్గర డబ్బులు తీసుకుని నా బిడ్డ పెళ్ళి రోజే నాపై అవిశ్వాసం పెట్టి మోసం చేశారని తెలిపారు. ఇచ్చిన డబ్బులకు నా వద్ద ఆధారాలు ఉన్నాయని, ఇచ్చిన తేది చెక్కులతో సహా ఆధారాలు ఉన్నాయని, పోలీస్ స్టేషన్ లో కేసు పెట్టి ఎలా వసూలు చేయాలో నాకు తెలుసు అని ఆయన అన్నారు. ఇచ్చిన డబ్బులకు రాజ్ కుమార్ నాకు చేసిన మోసానికి మా ఇద్దరి మధ్య జరిగిన గొడవకు ఆర్యవైశ్యులకు ఎలాంటి సంబంధం లేదని, కావాలని నాపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నాడని ఆయన ఆరోపించారు. ఆర్యవైశ్యులకు నాకు మంచి సత్సంబంధాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. నేను ఏమి అవినీతి చేశానో దమ్ముంటే బయట పెట్టండని, దేనికైనా నేను సిద్ధంగా ఉన్నానని సవాల్ విసిరారు. కౌన్సిలర్లు అడిగిన డబ్బులు నేను ఇవ్వనందుకే నన్ను బ్లాక్ మెయిల్ చేసి నాపై అవిశ్వాసం పెట్టారని ఆయన అన్నారు. వ్యక్తిగత అవసరాల కోసం పార్టీలు మారిన వ్యక్తి కౌన్సిలర్ పొనగంటి మల్లయ్య అని, తెలుగుదేశం పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి కాంగ్రెస్ పార్టీ నుండి పిఆర్‌పి పార్టీలోకి, పిఆర్‌పి పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి బిఆర్ఎస్ పార్టీ నుండి మళ్ళీ కాంగ్రెస్ పార్టీలోకి మారిన చరిత్ర పొనగంటి మల్లయ్యదని ఆరోపించారు. ఎవరు హత్యలు చేపించారో, ఎవరు భూ కబ్జాలకు పాల్పడ్డారో అందరికి తెలుసు అని ఆయన వ్యాఖ్యానించారు. కేసులు తప్పించుకునేందుకు ఎవరు పార్టీలు మారారో పట్టణ ప్రజలకు తెలుసు అని ఆయన అన్నారు. కౌన్సిలర్ రాజ్ కుమార్ పై మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వర్గం కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సీనియర్ జర్నలిస్ట్‌పై జరిగిన దాడిని ఖండించిన ఐజెయు జాతీయ అధ్యక్షుడు

గోదావరిఖని, ప్రభాతవార్త.

ముంబైకి చెందిన ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ నిఖిల్ వాఘ్లేపై జరిగిన దాడిని ఇండియన్ జర్నలిస్టుల యూనియన్ (ఐజెయు) జాతీయ అధ్యక్షుడు వినోద్ కోహ్లీ, సెక్రటరీ జనరల్ ఎస్.సబానాయకన్ తీవ్రంగా ఖండించారు.



ఒక రాజకీయ సమావేశంలో పాల్గొనేందుకు కారులో వెళ్తున్న వాఘ్లేను అడ్డగించి, దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఐజెయు నాయకులు మహారాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత శుక్రవారం నాడు నిఖిల్ వాఘ్లే విధి నిర్వహణలో ఉండగా, అధికార పార్టీకి చెందిన వారిగా అనుమానిస్తున్న కొందరు అడ్డగించి, దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. ఈ దాడిలో వాఘ్లే ప్రయాణిస్తున్న కారు అద్దాలు ధ్వంసం అయ్యాయని తెలిపారు. ఈ దాడికి తెగబడిన వారిని త్వరితంగా శిక్షించి, సాధారణ ప్రజల్లో ఆత్మస్థైర్యం నింపాలని వినోద్ కోహ్లీ, సబా నాయకన్, ఐజెయు జాతీయ కార్యదర్శి బి.రాజమౌళి చారి, కార్యవర్గ సభ్యుడు అవ్వారి భాస్కర్ ఒక ప్రకటనలో కోరారు.

## ట్రాక్టర్ బోల్తా

**- ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలు**

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం ఎన్గల్-హన్మాజీపేట గ్రామాల మధ్య మంగళవారం



ట్రాక్టర్ అదుపు తప్పి బ్రిడ్జీపై నుంచి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఎన్గల్ గ్రామానికి చెందిన ఏనుగుల గణేష్, నేరెళ్ల అజయ్ అనే యువకులకు తీవ్ర గాయాలు కాగా, వేములవాడ ఆసుపత్రికి తరలించారు. ఇందులో గణేష్ చేతు విరుగగా, అజయ్ తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. అజయ్‌కు తీవ్ర గాయాలు కాగా, కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. ఎన్గల్ గ్రామం నుంచి హన్మాజీ పేట గ్రామానికి ట్రాక్టర్‌ను ఇంజన్‌లో వెళ్తుండగా, ఈ ప్రమాదం జరిగింది. సంఘటన స్థలాన్ని పోలీసులు సందర్శించి, దర్యాప్తు చేస్తున్నారు.

## రామగుండం పోలీస్ కమిషనర్‌గా ఎం.శ్రీనివాసులు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



రామగుండం పోలీస్ కమిషనర్‌గా ఎం.శ్రీనివాసులు నియమి తుల య్యారు. ఈ మేరకు ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంత కుమారీ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఇక్కడ సిపిగా విధులు నిర్వహించిన రెమా రాజేశ్వరిని ఇటీవల బదిలీ చేశారు. ఈ క్రమంలో రామగుండం సిపిగా మొదట ఎల్ఎస్.చౌహాన్‌కు పోస్టింగ్ ఇచ్చినప్పటికీ తాజాగా దాన్ని రద్దు చేశారు. 2006 ఐపిఎస్ బ్యాచ్‌కు చెందిన పోస్టింగ్ వెయిటింగ్‌లో ఉన్న డిఐజి స్థాయి అధికారి ఎం.శ్రీనివాసులును రామగుండం పోలీస్ కమిషనర్‌గా నియమిస్తూ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంత కుమారీ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## దగ్గరుండి డాటా ఎంట్రీ చేయించిన కార్పొరేటర్

గోదావరిఖని, ప్రభాతవార్త.

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో భాగంగా 200 యూనిట్ల కరెంట్ ఫ్రీకి సంబంధించిన సమాచారాన్ని 44వ డివిజన్‌లో కార్పొరేటర్ ఎండి.ముస్తాఫా దగ్గరుండి డాటా ఎంట్రీ చేయించారు. రేషన్ కార్డు, ఆధార్ కార్డు సమాచారాన్ని సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో కలిసి సమాచారాన్ని ఇంటింటికి తిరుగుతూ సేకరించి, ఆన్‌లైన్ చేయించారు.

## పదవ తరగతి మూల్యాంకనం మార్కుల పరిశీలన

చందుర్తి, ప్రభాతవార్త.

మార్చి 18న జరిగే పదవ తరగతి పరీక్షలను పురస్కరించుకొని చందుర్తి మండలం ఎన్గల్, సనుగుల, నర్సింగాపూర్, మర్రిగడ్డ తదితర పాఠశాలలను, రుద్రంగి మండలంలో కస్తూర్బా పాఠశాల, ఉన్నత పాఠశాల,



కేరళ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థుల అంతర్గత మార్కులు, నిర్మాణాత్మక మూల్యాంకనం, నమోదు చేసిన మార్కులు, సంబంధిత రికార్డులు, విద్యార్థుల నోట్ పుస్తకాలు తదితర అంశాలపై బుధవారం క్షుణ్ణంగా పరిశీలించి, తగు సూచనలు, సలహాలు చేసి, తనిఖీ బృందం ప్రధానోపాధ్యాయులు, మండల నోడల్ అధికారి వినయ్‌కుమార్‌కు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు మరింత స్పష్టమైన అవగాహనతో చదివితేనే ఆశించిన స్థాయిలో విజయం సాధించడం సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పరిశీలన బృంద ప్రధానోపాధ్యాయులు సునీత, సభ్యులు మేడికాల అంజయ్య, మహేష్, మల్లారెడ్డి, కృష్ణ చైతన్య, కెజిబివిఎస్‌ఓ వనిత తదితరులున్నారు.

## కళాకారుల అవగాహన

పెద్దపల్లి, ప్రభాతవార్త.

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ వారి ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత, డ్రగ్స్, మాదక ద్రవ్యాలపైన, బేటీ బచావో, బేటీ పడావోపై తెలంగాణ సంస్కృతిక సారథి కళాబృందం తమ ఆట పాటల ద్వారా మంగళవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాకారులు గుండ్ల స్నేమలత, దయా నర్సింగ్, బుర్ర శంకర్ గౌడ్, ఢిల్లీ వెంకటస్వామి, సాన గుండా రవీందర్, నారగోని సరిత, స్పందన, స్వప్న, శ్వేత, ఉప్పు స్పందన తదితరులున్నారు.



## సమ్మెకు దూరంగా ఉండండి

**- సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

ఈ నెల 16న జాతీయ సంఘాలు తలపెట్టిన ఒక్క రోజు టోకెన్ సమ్మెకు సింగరేణి ఉద్యోగులు దూరంగా ఉండాలని ఆర్జీ 2 జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ ఒక ప్రకటనలో కార్మికులను కోరారు. ఆర్థిక సంవత్సరం దగ్గర పడుతున్న క్రమంలో ఉత్పత్తి లక్ష్యాలు సాధించే దిశగా సింగరేణి వెళ్తున్న ఈ తరుణంలో సమ్మెల వల్ల ఉత్పత్తికి అంతరాయం ఏర్పడుతుందని, సమ్మె డిమాండ్లు సింగరేణి సంస్థ పరిధిలోనివి కావని, సింగరేణి సంస్థ మాత్రమే పరిష్కరించే సమస్యలు కావని, కేంద్ర ప్రభుత్వ పరిధిలోని సమస్యలని తెలిపారు. విజ్ఞులైన సింగరేణి ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు గమనించి సమ్మెకు దూరంగా ఉండాలని వారు కోరారు. అలాగే వార్షిక లక్ష్యాల సాధనకు దాదాపు 50 రోజుల సమయం మాత్రమే ఉన్నందున ఉత్పత్తి లక్ష్యాల సాధన కుంటు పడకుండా ఉండాలంటే సమ్మెలకు దూరంగా ఉంటూ ఉత్పత్తి సాధించే విధంగా విధులకు హాజరు కావాలని కోరారు.



## ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణకు హెల్త్ ప్రొఫైల్ రూపకల్పన

**- సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఉద్యోగుల హెల్త్ స్క్రీనింగ్ క్యాంప్ ఏర్పాటు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జిల్లాలో పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, అధికారుల ఆరోగ్య పరిరక్షణ దిశగా హెల్త్ ప్రొఫైల్ రూపకల్పనకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంకల్పించి, సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో హెల్త్ స్క్రీనింగ్ క్యాంప్ ఏర్పాటు చేశారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ హెల్త్ స్క్రీనింగ్ క్యాంప్ ఏర్పాటు చేసి సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో పని చేస్తున్న ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి హెల్త్ ప్రొఫైల్ రూపొందించారు. హెల్త్ స్క్రీనింగ్ క్యాంప్‌లో అవసరమైన మేర రిజిస్ట్రేషన్ కేంద్రాలు, ఉద్యోగులను కన్సల్టేషన్ చేసేందుకు వీలుగా వైద్యులను అందుబాటులో ఉంచారు. హెల్త్ స్క్రీనింగ్ క్యాంప్‌నకు వచ్చిన ప్రతి ఉద్యోగిని వైద్యులు పరీక్షించి, వారి మెడికల్ హిస్టరీ తెలుసుకొని అవసరమైన పరీక్షలు చేశారు. ఉద్యోగుల ఆరోగ్య నిమిత్తం ప్రత్యేక శ్రద్ధతో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో గతంలో సైతం పరీక్షలు నిర్వహించామని, ప్రస్తుతం మరోసారి జిల్లా ఆసుపత్రిలో పని చేసే ఫిజిషియన్‌తో ఏర్పాటు చేసిన ప్రత్యేక మెడికల్ హెల్త్ స్క్రీనింగ్ క్యాంప్‌ను అడిషనల్ కలెక్టర్ జె.అరుణశ్రీతోపాటు ఉద్యోగులందరూ వినియోగించుకున్నారని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ హెల్త్ చెకప్ స్క్రీనింగ్ క్యాంప్‌లో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, జిల్లా ఆసుపత్రి ఫిజిషియన్, వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్లు, మెడికల్ సిబ్బంది తదితరులున్నారు.



## నేరాలు-దారుణాలు

## గృహ జ్యోతి పథకానికి బారులు తీరిన జనాలు

చందుర్తి, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు గృహ జ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించే కార్యక్రమానికి శ్రీకారం చుడుతుండగా, ఇందుకు సంబంధించి విద్యుత్ వినియోగదారుల నుంచి సెస్ సిబ్బంది వివరాలను సేకరిస్తున్నారు. చందుర్తి మండలంలో మంగళవారం అన్ని గ్రామాల్లో గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సెస్ సిబ్బంది రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ప్రజా పాలన దరఖాస్తు నెంబర్, సెల్ ఫోన్ నెంబర్ తదితర వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. 6 గ్యారెంటీలలో ఒకటైన 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ మాఫీ కోసం గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో బారులు తీరారు. సెస్ వినియోగదారులు తమ వివరాలను నమోదు చేసుకోవడానికి ఈ నెల 15వ తేదీ వరకు చివరి అవకాశం ఉందని సెస్ ఏఈ మహేష్ తెలిపారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.



## అనుమతికి విరుద్ధంగా నిర్మాణాలు కూల్చివేత

కోరుట్ల, ప్రభాతవార్త

ఎన్ఫోర్స్మెంట్ టీమ్ లీడర్, రెవెన్యూ డివిజనల్ అధికారి, మున్సిపల్ కమీషనర్ ఆదేశాల మేరకు పట్టణంలో అనుమతికి విరుద్ధంగా నిర్మించిన, అనుమతి లేకుండా నిర్మించిన నిర్మాణాలపై ఎన్ఫోర్స్మెంట్ టీం సభ్యులచే తొలగించారు. పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం ఉత్తరం



దిక్కున నాలాను ఆక్రమించిన నిర్మాణంను 22వ వార్డులో రోడ్‌పై నిర్మించిన ర్యాంప్‌ను, సాయిబాబా టెంపుల్ వెనుక ఆదిరాస్తాలో నిర్మిస్తున్న నిర్మాణాలను తొలగించారు. హైకోర్టు ఆదేశాల మేరకు జవహర్‌రోడ్‌లో సెట్‌బ్యాక్ లేకుండా నిర్మించిన చౌహాన్ లలిత నిర్మాణంపై తగు చర్యలు తీసుకోని కూల్చివేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ టీపీఓ ప్రవీణ్, టీపీఎస్ రమ్య, ఎన్ఫోర్స్మెంట్ టీం సభ్యులు, రెవెన్యూ శాఖ, అగ్నిమాపక శాఖ, పోలీస్‌శాఖ, ఆర్అండ్‌బీ అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అయోధ్య బాలరాముని దర్శనయాత్ర

కోరుట్ల, ప్రభాతవార్త

అయోధ్య బాలరాముని దర్శనయాత్రకు కోరుట్ల నియోజకవర్గ బీజేపీ నాయకులు బయలుదేరారు. ఈ సందర్భంగా పట్టణ బీజేపీ అధ్యక్షుడు బింగి వెంకటేష్ మాట్లాడుతూ 13వ తేది మధ్యాహ్నం అయోధ్యలో నిర్మించిన



భవ్యమైన దివ్యమైన రామ మందిర నిర్మాణంతో పాటూ అందులో ప్రతిష్ఠించిన బాలరాముని విగ్రహం దర్శనానికి వెళ్లి భారతీయ జనతా పార్టీ హైదరాబాద్ నుండి రైల్వేలో వెళ్లేందుకు ఇబ్బందిగా ఉండి పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ రైల్వే అధికారులతో మాట్లాడి నిజామాబాద్‌లో పార్లమెంట్ పరిధిలోని భారతీయ జనతా పార్టీ భక్తులందరికీ నిజామాబాద్ నుండి రైలు సౌకర్యం కల్పించి భవ్యమైన దివ్యమైన రామ మందిరం దర్శించుకోవడానికి సౌకర్యాన్ని ఏర్పాటు చేసిన పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణాధ్యక్షుడు బింగి వెంకటేష్, కౌన్సిలర్ మాదవేని నరేష్, నాయకులు చెట్పల్లి సాగర్, కముటం ఉదయ్, గోనెల రాజశేఖర్, శ్రీను, సంతోష్, సాయికుమార్, అశోక్, శ్యామ్, పండరి, నరేష్, శంకర్, విజయ్‌కుమార్ తదితరులున్నారు.

## కోరుట్ల మున్సిపల్ కమీషనర్‌గా తిరుపతి

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల మున్సిపల్ కమీషనర్‌గా తిరుపతి నియమితులయ్యారు. ఇక్కడ పనిచేసిన మున్సిపల్ కమీషనర్ రాజేశ్వర్ బదిలీపై వెళ్లారు. మున్సిపల్ కార్యాలయంలో ఆర్ఓగా విధులు నిర్వహిస్తున్న తిరుపతిని కోరుట్ల మున్సిపల్ కమీషనర్‌గా నియమిస్తూ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల తనిఖీ

కథలాపూర్, ప్రభాతవార్త

మండల కేం ద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యా నోడల్ అధికారి బి.నారాయణ ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఇంటర్మీడియట్ విద్య ప్రయోగ పరీక్షలు జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న సందర్భంగా కథలాపూర్‌లోని కళాశాల కేంద్రాన్ని సందర్శించారు. ప్రయోగ పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మొదటి సంవత్సరం విద్యార్థులతో ముఖాముఖిలో భాగంగా ఈ నెల 16న నిర్వహించబోయే ఆంగ్ల ప్రయోగ పరీక్షల ఆవశ్యకతను వివరించారు. పదవ తరగతి పరీక్షల సమయసూచకతో కూడిన కార్డులను ఆవిష్కరించి విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గౌసూర్ రహమాన్, కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో మాస్ట్రో విద్యార్థులు

కోరుట్ల, ప్రభాతవార్త

మంగళవారం ప్రకటించిన జేఈఈ మెయిన్స్ సెషన్-1 ఫలితాల్లో స్థానిక



మాస్ట్రో జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు జాతీయ స్థాయి ర్యాంక్ సాధించి జగిత్యాల జిల్లాలోనే అ గ్రస్థానంలో నిలిచారు. విద్యార్థులు అలిశెట్టి శ్రీనిధి 83.79, అచ్చ భువనకృతి 77.01 శాతం సాధించారు. వీరిని కళాశాల కరస్పాండెంట్ ఆకుల రాజేష్, ఉపన్యాసక బృందం అభినందించారు.

## జగిత్యాల జిల్లాలో ఇద్దరు డిఎస్పీల బదిలీ

### జగిత్యాల డిఎస్పీగా రఘుచందర్

### మెట్‌పల్లి డిఎస్పీగా ఉమా మహేశ్వర రావు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

రాష్ట్రవ్యాప్తంగా 110 మంది డిఎస్పీల బదిలీలు చేపట్టగా జగిత్యాల జిల్లాలోని ఇద్దరిని బదిలీ చేస్తూ డిజిపి రవిగుప్తా ఉత్తర్వులు జారీచేశారు.



జగిత్యాల డిఎస్పీ ఎన్.వెంకటస్వామి సిపిటిసి హైదరాబాద్ ఎసిపిగా బదిలీ కాగా ఆయన స్థానంలో వరంగల్ జిల్లా వర్ధన్నపేట ఎసిపి డి.రఘుచందర్‌ను జగిత్యాల డిఎస్పీగా నియామకం చేశారు. మెట్‌పల్లి డిఎస్పీ వి.రవీం ధర్‌రెడ్డిని బదిలీ చేస్తూ ఆయనను డిజిపి కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశాలు జారీచేశారు. సైబర్ క్రైమ్ డిఎస్పీగా పనిచేసిన కె.ఉమా మహేశ్వరరావు,మెట్‌పల్లి డిఎస్పీగా బదిలీ అయ్యారు.

## నిజాంబాద్ ఎంపి అరవింద్‌ను శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవానికి ఆహ్వానం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల అంబారిపేట స్వయంభు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి నిజాంబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురిని వారి నివాసంలో ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఆహ్వానించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జీ డా.భోగ శ్రావణిప్రవీణ్.తదితరులున్నారు.






## నిజాంబాద్ నుండి అయోధ్య బాలరాముడు ధర్శనానికి ట్రైన్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

నిజాంబాద్ పార్లమెంట్ నుండి శ్రీ అయోధ్య బాల రాముడు దివ్యదర్శనం



కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆస్తా స్పెషల్ ట్రైన్‌ను నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్,నిజాంబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ,గుప్తాతో కలిసి జెండా ఊపి ప్రారంభించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జీ డా.భోగ శ్రావణిప్రవీణ్.

## నిజాంబాద్ నుండి అయోధ్య బాలరాముడు ధర్శనానికి ట్రైన్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

నిజాంబాద్ పార్లమెంట్ నుండి శ్రీ అయోధ్య బాల రాముడు దివ్యదర్శనం



కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆస్తా స్పెషల్ ట్రైన్‌ను నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్,నిజాంబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ,గుప్తాతో కలిసి జెండా ఊపి ప్రారంభించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జీ డా.భోగ శ్రావణిప్రవీణ్.

## గుండెపోటుతో గౌడ సంఘం గ్రామశాఖ మాజీ అధ్యక్షుడు మృతి

ఓదెల, ప్రభాత వార్త:

గుండెపోటుతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన ఓదెల మండలంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.... ఓదెల మండలం రూప్ నారాయణ పేట గ్రామానికి చెందిన ఆరెల్లి ఐలయ్య అనే వ్యక్తి మంగళవారం ఛాతిలో నొప్పి వస్తుందని కుటుంబీకులకు తెలిపాడు. గమనించిన కుటుంబీకులు 108 కి సమాచారం అందించి వాహనంలో సుల్తానాబాద్ ప్రభుత్వ హస్పటల్ కు తరలించారు. డాక్టర్లు పరిశీలించి వైద్య పరీక్షలు చేస్తున్న క్రమంలో మృతి చెందాడని తెలిపారు. కాగా మృతునికి భార్య అనిత, కుమారుడు, కూతురు కలరు. మృతుడు నిరుపేద కుటుంబం అని, ప్రభుత్వ పరంగా కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.

# ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజం

# ప్రజాసేవే నా లక్ష్యం

### కోర్టులోకి వస్తే స్వంత ఇంటిలాగా అనిపిస్తోంది

### ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ఎన్నికల్లో గెలుపోటములు సహజమని ఓటమి చందానని కుంగిపోకుండా ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తానని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.నేను జగిత్యాల కోర్టులో న్యాయవాదిగా పనిచేశానని మాజీమంత్రి,కాంగ్రెస్ సీనియర్ నేత,కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి అన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రధాన న్యాయస్థానంలో నూతనంగా నిర్మించిన హాల్‌ను జీవన్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు.న్యాయస్థానంలో కావలసిన పనులు ఛాంబర్ ఫ్లోరింగ్ లిఫ్ట్ అదనపు అంతస్తు నిర్మాణం పనులకు నిధులు సమకూరేలా కృషి చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ నాకు గెలుపు ఓటములు సహాజమని 2018 ఎన్నికల్లో ఓడిన తదుపరి పట్టభద్రుల ఎమ్మెల్సీగా అందరి సహకారంతో పార్టీలకు అతీతంగా నా గెలుపుకు సహకరించారు అని భవిష్యత్‌లో కూడా మీ సహకారం ఉంటుందని భావిస్తున్నానన్నారు.పెద్దలు,న్యాయవాద సభ్యులు తెలిపిన విధంగా కోర్టు సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో పరిష్కరించ జరిగే సమస్యలను పరిష్యరించబడే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి హామీ ఇచ్చారు.బార్ అసోసియేషన్ సభ్యులు జిల్లా ప్రధాన న్యాయస్థానం మరమ్మత్తుల పనులకు నిధులు కేటాయిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో న్యాయవాదులు శ్రీపాల్‌రెడ్డి,బండ భాస్కర్‌రెడ్డి,తాండ్ర సురేందర్,గుంటి జగదీశ్వర్,అంజయ్య, మధుసూదన రెడ్డి,బెత్తెపు లక్ష్మణ్,శ్రీరాములు,శంకర్‌రెడ్డి,డబ్బు లక్ష్మారెడ్డి,రేపల్లె హరికృష్ణ,తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 16న గ్రామీణ భారత్ బంధులో పాల్గొంటాం

### జిల్లా కలెక్టర్‌కు ఏఐటియుసి సమ్మె నోటీస్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ఈనెల 16న దేశ వ్యాప్తంగా జరిగే కార్మికుల సమ్మె,గ్రామీణ భారత్ బంధులో మేము సైతం పాల్గొంటామని గిడ్డంగుల హామాలి లేబర్ కాంట్రాక్టు సహకార సంఘం సభ్యుల పక్షాన ఏఐటియుసి నాయకులు మంగళవారం కలెక్టరేట్ ఏఓకు సమ్మె నోటీస్ అందజేశారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతు,ప్రజా,కార్మిక,రైతు కూలీల వ్యతిరేక విదానాలకు నిరసనగా జయింట్ ప్లాట్ఫర్మ్ ఆఫ్ గ్రేడ్ యూనియన్లు,కార్మిక,వివిధ రకాల ఉద్యోగ సంఘాలు అఖిల భారత స్థాయిలో కార్మిక సమ్మెతో పాటు గ్రామీణ భారత్ బంధు పాటించాలని పిలుపునిచ్చాయని ఏఐటియుసి నాయకులు శ్రీగాధ దేవదాసు,వెన్న మహేష్‌లు తెలిపారు.అందుకు గిడ్డంగుల సంస్థ కార్మికులం సైతం సమ్మెలో పాల్గొంటున్నామని అధ్యక్షులు జాడి తిరుపతి ,దుర్గయ్య,శ్రీనివాస్‌లు ఏఓకు ఇచ్చిన సమ్మె నోటీసులో పేర్కొన్నారు.



## కనికరం లేని కొడుకులు

### తల్లిదండ్రులను ఇంటిలో నుంచి గెంటివేత

### ఆశ్రయమిచ్చిన సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణంకు చెందిన కుంచాల రాజయ్య (70),అనసూయ (65) అనే తల్లిదండ్రులను కన్నకొడుకులు సోమవారం రాత్రి వేళ తమ స్వంత ఇంటిలో నుంచి గెంటివేయడంతో పాత బస్టాండ్‌లో ఏడుస్తూ కూర్చున్నారు.జిల్లా సీనియర్ సిటిజెన్స్ అధ్యక్షులు హరి అశోక్‌కుమార్ గమనించి వారిన వివరాలు అడుగగా తమ కోడళ్ల ప్రోద్భలంతో తమను ఇంటిలో నుంచి గెంటి వేశారని రోధిస్తూ చెప్పారు.వెంటనే తన ఇంట్లో ఆ వృద్ధ తల్లిదండ్రులకు ఆ రాత్రి ఆశ్రయమిచ్చిన హరి అశోక్‌కుమార్ మంగళ ˇవారం ఉ3దయమే ఆ కొడుకుల వద్దకు తమ అసోసియేషన్ ప్రతినిదులతో వెళ్లి ఆ కనికరం లేని కొడుకులకు,కోడళ్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు.వయోవృద్ధుల సంక్షేమ,రక్షణ చట్టంపై అవగాహన కల్పించారు.నిరాదరిస్తే 3 నెలల జైలు శిక్ష,జరిమానా అందరికీ ట్రిబ్యునల్ చైర్మన్ అయిన ఆర్డీవో విధిస్తారని కౌన్సిలింగ్ ఇచ్చారు.ఇది వరకు ఆర్డీవో నర్సింహామూర్తి వయోవృద్ధుల కేసుల్లో ఇచ్చిన తీర్పులను వివరించారు.ఈ కౌన్సిలింగ్‌తో వారు స్పందించి తిరిగి వెళ్లి తల్లిదండ్రులను క్షమాపణ చెప్పి తమ ఇంటిలోకి ఆహ్వానించారు.వారిని ఎలాంటి ఇబ్బందులకు గురి చేయకుండా తగు వైద్య సౌకర్యాలు చూసుకుంటామని ఒప్పంద పత్రాన్ని రాసి ఇచ్చారు.ఒక వేళ అతిక్రమిస్తే ఆర్డీవోకు ఫిర్యాదు చేయండని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వెలుముల ప్రకాష రావు,ఉపాధ్యాక్షులు కౌన్సిలింగ్ అధికారులు పిసి హన్మంతరెడ్డి,బొల్లం విజయ్,ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.అశోక్‌రావు,బొల్లం కరుణ పాల్గొన్నారు.

## సామాజిక అంశాలపై జిల్లా పోలీస్ కళ బృందం ద్వారా ప్రజలకు అవగాహన

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**

జిల్లా ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్ ఆదేశాల మేరకు మల్లాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జగిత్యాల రూరల్ మండల పరిధిలోని కుస్తాపుర్-రత్నాపూర్ గ్రామంలో పోలీస్ కళాబృందం వారు మూఢ నమ్మకాలు,ఆత్మహత్యల నివారణ,రోడ్డు ప్రమాదాలు,ట్రాఫిక్ నియమాలు,గల్ఫ్ ఏజెంట్‌ల మోసాలు,సైబర్ మోసాలు,నివారణపై అవగాహన,సిసి కెమెరాల యొక్క ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.యువత చెడు వ్యసనాలు,తాగి డ్రైవింగ్ చేయడం,లైసెన్స్ లేని వాహనాలు నడపడం,హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు.మంత్రాలు,తంత్రాలు నమ్మి మోసపోవద్దని,సమస్య ఉంటే 100 కు కాల్ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎచ్‌సి అశోక్,గ్రామ మాజీ సర్పంచ్,పోలీస్ సిబ్బంది,పోలీస్ కళా బృందం సభ్యులు,గ్రామస్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



## ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**వెల్గటూర్,ప్రభాతవార్త :**

ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఎల్కటూరి లక్ష్మినారాయణ(35) ఆత్మహత్య చేసుకున్న సంఘటన తాళ్ల కొత్తపేట గ్రామంలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని తాళ్లకొత్తపేట గ్రామానికి చెందిన మృతుడు ఎల్కటూరి లక్ష్మినారాయణ ఆర్థిక ఇబ్బందులు తాళలేక సోమవారం రాత్రి 10 గంటల ప్రాంతంలో తన ఇంట్లో ఇనుప రాడుకు నైలన్ తాడుతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు.మృతుని భార్య సౌందర్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉ వ నా నా ౧ ౦ తెలిపారు.మృతునికి ఇద్దరు కుమారులు ఉన్నారు.



# జగిత్యాల వార్త

## పోలీస్ భద్రత పథకం చెక్కు అందించిన ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

పోలీసు భద్రత పథకం పోలీస్ కుటుంబాలకు ఆర్థిక భరోసా కలిగిస్తుందని జగిత్యాల జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ అన్నారు.జగిత్యాల జిల్లా వెల్గటూర్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తూ అనారోగ్యంతో మృతి చెందిన ఎఎస్సై రాజమల్లయ్య కుటుంబానికి జగిత్యాల జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ భద్రత పతకం కింద మంజూరు కాబడిన 7,63,040/- రూపాయల చెక్కును రాజమల్లయ్య భార్యకు అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీసన్‌ప్రీత్‌సింగ్ మాట్లాడుతూ రాజమల్లయ్య కుటుంబానికి పోలీస్ శాఖ తరుపున పూర్తి సహకారం అందిస్తూ వారి కుటుంబానికి భరోసా కల్పిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ అధికారి అమర్నాథ్,సూపరిండెంట్ నయిం పాల్గొన్నారు.



## డిమాండ్ వృత్తుల్లో శిక్షణ తీసుకోవాలి

### జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారిణి సత్తమ్మ

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

మార్కెట్‌లో డిమాండ్ ఉన్న వ్యాపారాల్లో ఉపాధి శిక్షణ పొందాలని జగిత్యాల జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారిణి సత్తెమ్మ అన్నారు.రాష్ట్ర ఉపాధి శిక్షణ శాఖ,నైపుణ్యాధికారి మంత్రిత్వ శాఖ సంకల్ప కార్యక్రమంలో భాగాలు మంగళవారం జగిత్యాల పట్టణంలోని సుఖీభవలో మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఇందులో నైపుణ్య శిక్షణ స్వయం ఉపాధి వేతన ఉపాధిపై అవగాహన కల్పించారు.ఇంకా ఈ కార్యక్రమంలో పాల్గొన్న వృత్తి నైపుణ్య నిపుణులు వివిధ అంశాలపై మహిళలకు అవగాహన కల్పించారు.ఈ అవగాహన కార్యక్రమంలో పట్టణానికి చెందిన దాదాపు 100 మంది మహిళలు పాల్గొన్నారు.



## దృష్టి లోప నివారణ కోసం విటమిన్ ఏ పై అవగాహన

**జూలపల్లి,ప్రభాతవార్త :** పిల్లలలో దృష్టి లోప నివారణ,ఈ మేరకు మంగళవారం రోజున జూలపల్లి మండల కేంద్రంలో అన్ని అంగన్వాడి కేంద్రాలలో 9 నెలల నుండి 5 సంవత్సరాలలోపు పిల్లలకు దృష్టిలోన నివారణకై విటమిన్ ఏ మందులను వాడాలని,డాక్టర్ సంపత్‌రెడ్డి,సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు,ఏఎన్‌ఎంలు,ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



## పోపా మెట్‌పల్లి పట్టణశాఖ అధ్యక్షుడిగా మధుసూదన్

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మెట్‌పల్లి పట్టణ పద్మశాలి సంఘ భవనంలో సోమవారం రాత్రి 8గం.ల సమయంలో పద్మశాలి ఆఫిసియల్స్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్స్ (పిఒపిఎ) మెట్‌పల్లి శాఖ ఎన్నికలు పొపా జిల్లా అధ్యక్షుడు కొక్కుల రాజేష్ ఎన్నికల ఆధికారి సమక్షంలో జరిగాయి. ఇట్టి ఎన్నికల్లో సంఘ అధ్యక్షుడిగా వంగరి మధుసూదన్, గౌరవాధ్యక్షుడిగా గుండెటి రాజరత్నాకర్, ప్రధాన కార్యదర్శిగా గాజంగి నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా దాసరి సుధాకర్, ఉపాధ్యక్షుడిగా పోతు లక్ష్మణ్, మ్యాన శ్రీనివాస్, మామిడాల లక్ష్మినారాయణ, మహిళ ఉపాధ్యక్షులుగా అంగరి అనిత, అసోసియేట్ కార్యదర్శులుగా వాసాల శేషశయన, ఈగ శ్రీధర్‌కుమార్, బత్తుల శివప్రసాద్, రాంపల్లి రాజేంద్ర ప్రసాద్, మహిళ అసోసియేట్ కార్యదర్శులుగా సామల విజయ, ప్రచార కార్యదర్శులుగా మోరశెట్టి ,గుంటుక అంజయ్య, ఆర్గనైజషన్ సెక్రటరిగా గుంటుక రఘునాథ్, గుజ్జెటి శ్రీధర్, చింతల రాజేంద్రప్రసాద్, లీగల్ సెల్ కన్వీనర్‌లుగా వంగరి గంగారాజం, రాంపల్లి జగన్, కార్యవర్గ సభ్యులు గా జనార్ధన్, అల్లకట్టు సత్యనారాయణ, విశాల్, గౌరవ సలహాదారులుగా గంగుల లక్ష్మణ్, కట్కం గంగారాం, బాలే శివాజీ, నడిమెట్ల సత్యనారాయణ, గంగుల సంతోష్, వేముల బృగు మహర్షి,లు ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పోపా జిల్లా ప్రధాన కార్యదర్శి దండె గోవర్ధన్, జిల్లా కోశాధికారి మచ్చ శంకర్, జిల్లా ఉపాధ్యక్ష/డు మాన రాజారం, చిప్ప సత్యనారాయణ, సుధాకర్, శ్రీధర్‌లు పాల్గొన్నారు.



## దేశం సురక్షంగా ఉండాలంటే మోడీకే ఓటేయ్యండి

### -బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దొనికెల నవీన్

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

గావ్ ఛలో కార్యక్రమంలో భాగంగా బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దొనికెల నవీన్ ఆధ్వర్యంలో పట్టణంలోని 14వ వార్డులో వివిధ వర్గాల ప్రజలతో, పార్టీ బూత్ కమిటి సభ్యులతో మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలువురు బూత్‌లో ఉన్నటువంటి రైతులతో, మహిళలతో మాట్లాడి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై, రాష్ట్రంలో ప్రతి గ్రామ పంచాయితీలో జరిగే అభివృద్ధి పనులన్నింటికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వమే నిధులు అందిసు_ందని, రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీలకు పైసా కేటాయించడం లేదని, అఖరికి పంచాయితీ సిబ్బందికి జీతాలు, కరెంట్ బిల్లులతో సహా అన్నింటికి కేంద్రమే నిధులను మంజూరు చేస్తుందని ఇట్టి నిధులను రాష్ట్ర ఫ్రభుత్వం వాడుకుంటుందని తెలిపారు. ఎలాంటి అవినీతి, అక్రమాలు లేకుండా దేశంలో ఆరునెలల్లో 8లక్షలకు పైగా ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మోడీదైతే, పరీక్షలు కూడా నిర్వహించడం చేతగాక పేపర్ లీకేజి పేరుతో పరీక్షలను రద్దుచేసి నిరుద్యోగులను రోడ్డుపాలు చేసిన చరిత్ర గత ప్రభుత్వానిదని కాబట్టి మోడినే మళ్ళీ గెలిపించుకుంటే ఈదేశం దశ, దిశ మారుతుందని సుస్థిరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మర్రిపోచయ్య, బిజెవైఎం నాయకులు సుంకెట విజయ్, కొయ్యల లక్ష్మణ్, రాజేంధర్, ఆర్మూర్ రంజిత్, లోలపు సంజీవ్, నర్స య్య, తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మకూర్‌లో సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మెట్‌పల్లి మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణానికి మంగళవారం భూమిపూజ చేశారు. ఇట్టి రోడ్డు పుప్పాల రాజేంధర్ ఇంటి నుండి సాయిబాబా గుడివరకు నిర్మించనుండగారోడ్డు నిర్మాణానికి



రూ.5లక్షల నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శంకీత్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, బిసి వెల్ఫేర్ జిల్లా అధ్యక్షుడు చిలివేరి దిలిప్‌గౌడ్, మాజీ సర్పంచ్ పాలెపు రాజన్న, మగ్గిడి భూమరెడ్డి, పిఎసిఎస్ వైస్‌చైర్మెన్ కుంట గంగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు కనకట్టు రాజశేకర్, కాటిపెల్లి ప్రదీప్‌రెడ్డి, మాసం చిన్నరాజం, ఎలేటి రాకేష్‌రెడ్డి, కాటిపెల్లి నరేష్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్యకు బయల్దేరిన మెట్‌పల్లి మండల బిజెపి శ్రేణులు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

అయోధ్య బాల రాముని దర్శనం కోసం నిజామాబాద్ రైల్వే స్టేషన్ నుండి మెట్‌పల్లి మండల భారతీయ జనతా పార్టీ శ్రేణులు మంగళవారం బయల్దేరి వెళ్ళారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండలాధ్యక్షుడు కోమ్ముల రాజ్‌పాల్‌రెడ్డి, మారు జనార్ధన్, బోగ గంగాధర్, తదితరులున్నారు.




## తోటి కార్మికుడికి అండగా ఉంటాం

### -మెట్‌పల్లి పెయింటర్స్ యూనియన్ అధ్యక్షుడు ఏశమేని గణేష్

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

మెట్‌పల్లి పెయింటర్స్ యూనియన్ అండ్ పిఒపి వర్కర్స్ యూనియన్ సభ్యుడైన నక్క కళ్యాన్ ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందగా రూ.15వేల ఆర్థిక సాయం, పనిచేస్తూ గాయపడిన షేక్ సోను, ఎర్ర అనిల్, నక్క అజయ్, చిట్యాల శ్యామ్‌లకు ఒక్కొక్కరికి రూ.2వేల చొప్పున మెట్‌పల్లి పెయింటర్స్ యూనియన్ అధ్యక్షుడు ఏశమేని గణేష్ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు పొన్నాల ఎల్లేష్, చౌదరి శివకుమార్, కోశాధికారి మాతంగి శ్రావణ్, రైటర్ అంకమల్ల మహేష్, తాల్లపల్లి కిష్టగౌడ్, శ్రావణ్, తదితరులుపాల్గొన్నారు.

## కవిత్వ పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైన ఆత్మకూర్ విద్యార్థి

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

సైన్ దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో జరిగిన కవిత్వపు పోటీలలో నీరు-సంరక్షణ అనే ఆంశంలో మెట్‌పల్లి మండలంలోని ఆత్మకూర్ పాఠశాలకు చెందిన పి.ధనిక్ అనే విద్యార్థి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు జగన్మోహన్ మంగళవారం తెలిపారు. కాగా రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థికి గైడ్ టీచర్లుగా సైన్స్ ఉపాధ్యాయులు టి.తిరుపతిచారి, వనీతలు వ్యవహరించగా ఈనెల 28న హైదరాబాద్‌లోని రవీంద్రభారతీలో రాష్ట్రస్థాయి పోటీలు జరగనున్నట్లు తెలిపారు. కాగా ఎంపికైన విద్యార్థిని, ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయులు అభినందించారు.



# మెట్‌పల్లి వార్త

## గ్రామ ప్రత్యేకాధికారికి సన్మానం

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మెట్‌పల్లి మండలం ఆత్మకూర్ గ్రామ పంచాయితీ ప్రత్యేకాధికారి



సంకీర్థ్‌ను ఆత్మకూర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం శాలువతో ఘనంగా సన్మానించారు. గ్రామంలో అందరూ సహకరించాలని ప్రత్యేకాదికారి కోరారు. ఈ కార్యక్రమంలో కాం గ్రెస్ ఎస్సి సెల్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు బాలరాజు, శేఖర్, లక్ష్మినారాయణ, సుమన్, నరేష్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన అనిల్

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

ఇబ్రహీంపట్నం ఎస్సై గా అనిల్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్సై ఉమాసాగర్ వెలగటూర్‌కు బదిలీపై వెళ్ళగా వెలగటూర్‌లో విధులు నిర్వహించిన అనిల్ ఇబ్రహీంపట్నంకు బదిలీపై వచ్చారు.




## 25వ వార్డులో విద్యుత్ బిల్లు వివరాల సేకరణ

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం 200యూనిట్ల లోపు కరెంట్ బిల్లు వచ్చే వారికి కరెంట్ బిల్లును మాఫీ చేయడానికి పట్టణంలోని 25వ వార్డులో విద్యుత్ సిబ్బంది మంగళవారం వివరాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో ఎఇ అమరేంధర్, వార్డు కౌన్సిలర్ మర్రి సహదేవ్, విద్యుత్ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన ఆర్టీ రీజియన్ జిఎం సేఫ్టీకి ఘన సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

యైటింక్లయిన్‌కాలనీ విశ్వ కర్మ శివాలయం కమిటీ ఆధ్వర్యంలో ఆలయంలో ఆర్జీ రీజియన్ సేఫ్టీ జిఎంగా పదవీ విరమణ పొందిన సందనాల సాంబయ్య దంపతులను మంగళవారం ఘనంగా సన్మానించారు. ముందుగా పదవీ విరమణ పొందిన ఆర్జీ రీజియన్ సేఫీ టజిఎం సందనాల సాంబయ్య దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ కమిటీ వారు శాలువా కప్పి, పూలబొకేలు, జ్ఞాపికలను అందజేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు నాగుల మల్యాల రాజమౌళి చార్యులు, ఆలయ పూజారి శ్రీనివాస్, సభ్యులు బొజ్జ వెంకటస్వామి, వి.రాజనర్స య్య, ప్రకాష్ చారీ, చొప్పదండి లక్ష్మిరాజం చారి, నగునూరి శంకరయ్య చారి, జి.రవీంద్ర చారి, బానాల లక్ష్మినారాయణ చారి తదితరులున్నారు.



# అర్హులైన వారందరినీ గృహజ్యోతిలో చేర్పిస్తాం

**- కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరి చందన**

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త ః

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన గృహజ్యోతి పథకంలో అర్హులైన



కుటుంబాలను చేర్పిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి కల్లూరి చందన తెలిపారు. సోమవారం సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 28వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ అర్హులైన కుటుంబాలను గృహజ్యోతి పథకంలో చేర్పించారు. ఈ సందర్భంగా చందన మాట్లాడుతూ గృహజ్యోతి పథకంలో రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అర్హులైన కుటుంబాలు వాడుకోవచ్చున్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తాము ఇంటింటికి వెళ్లి అర్హులైన కుటుంబాలను ఈ పథకంలో చేర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజ్, రమ్య సెస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నల్గొండ సభకు భయలుదేరిన బిఆర్ఎస్ నాయకులు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త ః

జిల్లా కేంద్రం నుండి బిఆర్ఎస్ నాయకులు చలో నల్గొండ సభకు మంగళవారం జిల్లా అధ్యక్షుడు తోట అగయ్య అధ్వర్యంలో సభకు



వెళ్ళినారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ కృష్ణ జలాలు పోరాట సభకు జిల్లా నుండి బారిగా తరలివెల్లడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం కృష్ణ జలాలపై రాష్ట్రానికి అన్యాయం చేయడం పై కేసీఆర్ సారధ్యంలో పోరాటం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, బొల్లి రాంమోహన్,గుడూరి ప్రవీణ్, రాజు, సికిందర్, మల్లారెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లీగల్ సెల్ చైర్మన్ కొప్పుల శంకర్‌కు పెద్దపల్లి ఎంపీ టికెట్ ఇవ్వాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

కాంగ్రెస్ పెద్దపల్లి ఎంపీ టికెట్ కాంగ్రెస్ రామగుండం నియోజక వర్గ లీగల్ సెల్ చైర్మన్ కొప్పుల శంకర్‌కు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, కన్వీనర్ ముష్క రవి కుమార్ కోరారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా పని చేస్తూ వివిధ పదవుల్లో పార్టీ అభివృద్ధికి ఆయన కృషి చేశారని గుర్తు చేశారు. 2002 నుంచి యువజన కాంగ్రెస్ నాయకుడిగా ఆయన రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోనే కాక జిల్లాలో కూడా పార్టీ చేపట్టిన ఆందోళన కార్యక్రమాలలో పాల్గొన్నారని తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి అభ్యర్థిగా కొప్పుల శంకర్‌ను మంత్రి శ్రీధర్‌బాబు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ సిఫారసు చేయాలని కోరారు. కొప్పుల శంకర్‌కు టికెట్ ఇస్తే తాము గెలిపిస్తామని అన్నారు. సమావేశంలో లీగల్ సెల్ ప్రతినిధులు వేల్పుల మురళీధర యాదవ్, సురేష్ కుమార్, అనురాధ, తాజుద్దీన్ బాబా, గొట్టె నరేష్, చిదురాల రమేష్, బొల్లం శ్యాంసుందర్ తదితరులున్నారు.



# గ్రామాల సమగ్రాభివృద్ధికి పంచాయతీ అధికారుల పాత్ర కీలకం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జిల్లాలోని గ్రామాల సమగ్రాభివృద్ధి దిశగా గ్రామీణ శాఖలకు అధిపతులుగా సంబంధిత అధికారులు అత్యుత్తమ సేవలందించారని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కొనియాడారు. రాష్ట్రంలో నిర్వహించిన గ్రామీణ పంచాయతీ అధికారుల బదిలీ నేపథ్యంలో బదిలీపై వెళ్తున్న జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, జడ్పి సిఈవోలకు మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ, అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్‌లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వ సేవలలో మనం 25 నుంచి 30 సంవత్సరాల పాటు ప్రజలకు సేవ చేస్తామని, చివరకు మనల్ని గుర్తు పెట్టుకునేది ప్రజలతో మనం వ్యవహరించిన తీరు, ఆపదలో వచ్చినప్పుడు వారికి కల్పించిన ధైర్యం, మనం పని చేసేటప్పుడు మన సహ అధికారులతో, సిబ్బందితో ప్రవర్తించిన తీరును చివరి వరకు జ్ఞాపకం పెట్టుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్‌లో మాట్లాడుతూ ప్రభుత్వ విధి నిర్వహణలో బదిలీలు సహజమని, పెద్దపల్లి జిల్లాలో కలెక్టర్ ఆదేశాలతో అధికారులు చిత్తశుద్ధితో చేసిన కృషి వల్ల అన్ని కార్యక్రమాలలో పెద్దపల్లి జిల్లా రాష్ట్ర స్థాయిలో ముందంజలో ఉందని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ వ్యవస్థ సమర్థవంతంగా జరగాలంటే గ్రామీణ అభివృద్ధి అధికారి, జడ్పి సీఈవో, పంచాయతీ అధికారుల పాత్ర కీలకంగా ఉంటుందని అన్నారు. బదిలీపై వెళ్తున్న జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి మాట్లాడుతూ పెద్దపల్లిలో పని చేయడం చాలా సంతృప్తి అందించిందని అన్నారు. బదిలీపై వెళ్తున్న జడ్పి సిఇఓ మాట్లాడుతూ గత 3 సంవత్సరాల కాలంగా పెద్దపల్లి జిల్లాలో పని చేయం సంతృప్తినిచ్చిందని అన్నారు. బదిలీపై వెళ్తున్న జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీధర్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాని వదిలి వెళ్లడం కొంత బాధగా ఉందని అన్నారు. అనంతరం బదిలీపై వెళ్తున్న జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీధర్, జడ్పి సీఈవో శ్రీనివాస్, అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి సునీతలను సన్మానించారు. కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్డీఓ సిహెచ్.మధుమోహన్, జిల్లా వ్యవసాయాధికారి ఆదిరెడ్డి, జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్, జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు, జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి, సంబంధిత జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులున్నారు.



# చికెన్ సెంటర్ యాజమానులు చికెన్ వ్యర్థాలను విక్రయించరాదు

**- మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

మున్సిపల్ కార్యాలయంలో పెద్దపల్లి చికెన్ సెంటర్ యాజమానులతో మున్సిపల్ కమిషనర్, తహాశీల్దార్, ఎస్ఐలు మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ చికెన్ సెంటర్ యాజమానులు నాణ్యమైన చికెన్ ప్రజలకు అందించాలని, చికెన్ సెంటర్లలో పరిశుభ్రత పాటించాలని, అలాగే అనవసరమైన వ్యర్థాలను ఇటుక బట్టి కార్మికులకు గానీ, ఇతరులకు గానీ విక్రయించరాదని, అలా విక్రయించినట్లయితే జరిమానాలు విధించబడుతాయని, అనవసరమైన వ్యర్థాలను మున్సిపల్ సానిటేషన్ సిబ్బందికి అందించాలని, మున్సిపల్ సిబ్బంది ద్వారా చికెన్ సెంటర్లను తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. తహాశీల్దార్ రాజకుమార్ మాట్లాడుతూ చికెన్ వ్యర్థాలను విక్రయించినట్లయితే చికెన్ సెంటర్ యాజమానులపై పిడి యాక్టులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఎస్ఐ మల్లేష్ మాట్లాడుతూ చికెన్ సెంటర్ యాజమానులు ఇష్టానుసారంగా వ్యర్థాలను విక్రయించినట్లయితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఐ రామస్వామి, జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్, శానిటరీ ఇన్స్పెక్టర్లు రాంమోహన్ రెడ్డి, పులిపాక రాజు, బొంగోని అనిల్ పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి కొత్తూరి మహేష్ చేయూత

చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామానికి చెందిన గీకురు శేఖర్ అకాల మరణం చెందడంతో చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం సూచన మేరకు ఆ కుటుంబ సభ్యులకు జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొత్తూరి మహేష్ ఆర్థిక చేయూతను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ మేరకు మృతుని కుటుంబాన్ని ఆయన పరామర్శించి ఓదార్చి మనోనిబ్బరంగా ఉండాలని కుటుంబ సభ్యులకు సూచించారు. ఈ సందర్భంగా ఐదువేల రూపాయల నగదును అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌మండలశాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు ఎల్లాల ఆదిరెడ్డి, నాయకులు సోమిడి శ్రీనివాస్, గడమల్ల గంగారాం, తిరుపతిరెడ్డి, తాండ్ర వేణుగోపాల్, నల్లల అఖిల్, గుండేటి విజయ్, తదితరులు పాల్గొన్నారు.



# క్షతగాత్రున్ని పరామర్శించిన పద్మాకర్ రెడ్డి

**చొప్పదండి ప్రభాతవార్త:** మండల పరిధిలోని రెవెల్లి గ్రామానికి చెందిన గంగాధర ఆంజనేయులు రోడ్డు ప్రమాదంలో గాయపడి కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రున్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి పరామర్శించారు. రోడ్డు ప్రమాదానికి సంబంధించిన వివరాలను అడిగి తెల్సుకున్నారు. ఆసుపత్రి వైద్యులను సంప్రదించి మెరుగైన వైద్యాన్నిఅందించాలని వైద్యులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, రామిడి రాజిరెడ్డి, నల్లాల అఖిల్, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# జ్ఞాన సరస్వతి ఆలయంలో నేడు సామూహిక అక్షరాభ్యాసాలు

**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో బుధవారం వసంత పంచమి సందర్భంగా సామూహిక అక్షరాభ్యాసాలను నిర్వహిస్తున్నామని ఆలయ ప్రధానార్చకులు సింహాచలం జగన్‌మోహన్‌స్వామి శ్రీబాష్యం నవ్యకుమార్లు తెలిపారు. ఉదయం 8 గంటల నుండి అక్షరాభ్యాసాలు కొనసాగుతాయని సూచించారు. భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. భక్తులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



# అంధుల, బధిరుల విద్యార్థులను సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా చైతన్య పరచాలి

**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

*కరీంనగర్, ప్రభాతవార్త:*

తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు జిల్లాలోని ప్రభుత్వ అంధుల, బధిరుల ఆశ్రమ పాఠశాలల్లో చదివే విద్యార్థులను సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించి చైతన్య పరచాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల నిధులపై జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి దిశానిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ప్రభుత్వ అంధుల, బధిరుల ఆశ్రమ పాఠశాలల్లో చదివే విద్యార్థుల కొరకు వారంలో 5 రోజులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి ఆ పిల్లలను చైతన్య పరచాలని ఆదేశించారు. ఏదైన విషయం గురించి చదివే దానికన్న, దానిని విని చూడడం ద్వారా ఆ విషయం త్వరగా చేరుకుంటుంది, కాబట్టి ప్రభుత్వ అంధుల, బధిరుల ఆశ్రమ పాఠశాలల్లో చదివే ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు, సాంస్కృతిక సారధి కళాకారులు వారంలో 5 రోజులు అంధుల,



బధిరుల ఆశ్రమ పాఠశాలలకు వెళ్లి, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, పరిశుభ్రత, రోజువారి అలవాట్లు, స్నేహిత కార్యక్రమాల గురించి ఆటపాటల ద్వారా పిల్లలకు అవగాహన కల్పించి చైతన్య పరచాలని సూచించారు. అదే విధంగా జిల్లాలోని ఇతర సారధి కళాకారులు ప్రభుత్వం ద్వారా ప్రవేశ పెడుతున్న వివిధ సంక్షేమ పథకాలతో పాటు, గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం గురించి, సి సెక్షన్ కాన్పుల వల్ల కలిగే ఇబ్బందులు మహిళల్లో రక్తహీనత తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆస్పత్రుల్లో ముహూర్తపు జననాలు, బాలల సంరక్షణ వారి ఆరోగ్యం, స్నేహిత గుడ్ టచ్ బ్యాడ్ టచ్, సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం, ప్రభుత్వ పాఠశాలల్లో అధునాతన విద్యావిధానం, ఆస్పత్రుల్లో ఆధునిక సదుపాయాలు, సురక్షిత నేటి వినియోగం, హెల్మెట్ డ్రైవింగ్, జెండర్ ఎడ్యుకేషన్, పాటించవలసిన ఆరోగ్య సూత్రాలు, ఎలాంటి ఆహారం తీసుకోవాలి, గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న పౌష్టికాహారం మొదలగు కార్యక్రమాలను, ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విధానం ద్వారా అందిస్తున్న విద్య, పచ్చదనం పరిశుభ్రత మొదలగు కార్యక్రమ గురించి క్లుప్తంగా విశదీకరించేలా ఆట పాట కార్యక్రమం ద్వారా ప్రజలకు అర్థమయ్యే రీతిలో పాటల ద్వారా గాని నృత్య రూపకంగా గాని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కరీంనగర్ జిల్లా సాంస్కృతిక సారధి కళాకారులకు కలెక్టర్ సూచించారు. సమాజం అభివృద్ధి పథంలో పయనిస్తున్న తరుణంలో, ఎప్పటికప్పుడు ప్రజల ఆలోచన విధానాలకు తగ్గట్టుగా ఆటపాట సాంస్కృతిక కార్యక్రమాలు ఉండాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సమాచార శాఖ సహాయ సంచాలకులు అబ్దుల్ కలీమ్, జిల్లా సాంస్కృతిక సారధి 22 మంది కళాకారులు వడ్లకొండ అనిల్, దుర్గ మురళి, జి.కోమల, వొల్లాలవాణి టి.రాజు, ఎం.సౌమ్య, ఎండి.నిజాముద్దీన్, కె.తిరుపతి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రామ భక్తులకు ఘన స్వాగతం పలికిన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

*జమ్మికుంట, ప్రభాత వార్త:*



కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని రామ భక్తులు ఈనెల 8వ తేదీ రోజున ప్రత్యేక రైలులో అయోధ్య వెళ్ళి శ్రీరాముని దివ్య దర్శనం చేసుకుని తిరిగి వచ్చిన సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, బిజెపి నాయకులు రామభక్తులకు జమ్మికుంట రైల్వే స్టేషన్ లో మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ హిందువుల ఆరాధ్యదైవమైన శ్రీరాముడు పుట్టిన అయోధ్యలో రామ మందిరం నిర్మాణం కోసం 500 సంవత్సరాల హిందువుల కోరిక అని, గుడి నిర్మాణం పోరాటంలో అనేక మంది హిందువులు అసువులు భాశారని గుర్తు చేశారు. ప్రత్యేక రైలులో వెళ్ళిన రామభక్తులు భక్తిశ్రద్ధలతో సంతోషంగా రాముని దర్శనం చేసుకుని తిరిగి వచ్చారని, అలాగే జిల్లాలోని అనేక మంది హిందువులు, రామభక్తులు రాముడు పుట్టిన అయోధ్యలో రామ మందిర దర్శనం చేసుని రాముని కృపకు పాత్రులు కాగలరని అన్నారు.

# ఐఐటీ-జెఈఈ(మెయిన్) మొదటి పరీక్ష ఫలితాలలో అల్ఫోర్స్‌కు పర్సంటైల్ పంట

*కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:*



మంగళవారం విడుదలైన ఐఐటీ-జేఈఈ(మెయిన్స్)- 2024 మొదటి విడత పరీక్ష ఫలితాలలో అల్ఫోర్స్ విద్యార్థులు అద్భుత ప్రతిభతో జాతీయ స్థాయిలో అత్యద్భుత పర్సంటైల్ సాధించారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి తెలిపారు. బి.ఆదిత్యారావు 99.85 పర్సంటైల్తో అగ్రస్థానంలో నిలువగా జి.శ్రీహాస్ 99.74, సుబోద్ చౌధరి 99.59, ఎం.శ్రీరామ్ 99.42, ప్రణీత్ 99.20, నిఖిల్ చోప్రా 99.08, ఏ.శివవరుణ్ 99.05, సీహెచ్.అనుష్య 98.99, పి.రాఘువేంద్ర రెడ్డి 98.96, ఎస్.సత్య అమూల్య 98.95, విశాల్ రెడ్డి 98.94, షఫీక్ 98.94, శివశంకరవరప్రసాద్ 98.91, శ్రీనిధి 98.83, ఎం.ప్రహర్ష 98.83, ఎం.పునిత్ మనోహర్ 98.83, రవిచంద్ర 98.42, ఏ.కార్తీక్ 98.19 సాధించారని తెలిపారు. అనేక మంది విద్యార్థులు 90 అపై పర్సంటైల్ సాధించడం విశేషమని, రెండవ విడత ఫలితాలలో కూడా అల్ఫోర్స్ విద్యార్థులు అఖండ విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఫలితాలలో అద్భుత పర్సంటైల్ సాధించిన అల్ఫోర్స్ ఆణిముత్యాలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని, ఈ విజయానికి తోడ్పడిన అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు.

## జెఈఈ మెయిన్స్‌లో ఎస్వి జెసి విజయదుందుభి

*కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:*



నగరంలోని ఎస్.వి.జెసి జూనియర్ కళాశాలలో జెఈఈ మెయిన్స్ లో జి.సాత్విక్ 90.8 పర్సంటైల్తో విజయ కేతనం ఎగురవేశాడు. దీంతో పాటు 85, 81, 79, 77 పర్సంటైల్తో విద్యార్థులు విజయాన్ని సాధించారు. ఈ ఫలితాల విజయోత్సాహంలో కళాశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం, హరికృష్ణ, వంగల సంతోష్‌రెడ్డి పాల్గొని విద్యార్థులు సాధించిన విజయానికి పుష్పగుచ్చం మెమెంటోలతో సత్కరించి, దీనికి సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులని వారి ప్రోత్సాహానికి కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థుల ఉన్నతి కోసం మా కళాశాల నిరంతరం కృషి చేస్తుందని కళాశాల డైరెక్టర్లు హరికృష్ణ, సంతోష్‌రెడ్డిలు పేర్కొన్నారు.

# వైభవంగా రథోత్సవం

*వీణవంక, ప్రభాత వార్త:*

వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో 12వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం మయూరగిరి పీఠాధిపతులు శతాధిక ప్రతిష్టాపన ఆచార్యులు శ్రీ నమిలకొండ రమణచార్య ఆధ్వర్యంలో సుదర్శన యజ్ఞం, బలిహరణం, రథోత్సవం, సాముహిక పూజ కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. పలు గ్రామాల నుండి వచ్చిన భక్తులు స్వామికి మొక్కులు చెల్లించి ప్రదక్షిణలు చేసిన అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ అర్చకులు చైర్మన్ దావేపల్లి సత్యనారాయణ, పండితులు, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఎస్‌యూ సెల్ఫ్ హెల్ఫ్ గ్రూప్ ఉద్యోగులపై విష ప్రచారం చేయకండి

**-అవాస్తవాల ప్రచారంపై ఈసి మెంబర్స్ సమాధానం చెప్పాలి..**

**-ఎ.యూ.ఈ.డబ్ల్యూ.యూ అధ్యక్షుడు పి.చంద్రశేఖర్**

*కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:*

శాతవాహన యూనివర్సిటీ(ఎస్.యూ)లో సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ల ద్వారా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులపై అవాస్తవాలు ప్రచారం చేయకండని కరీంనగర్ ఆల్ యూనివర్సిటీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్(ఎ.యూ.ఈ.డబ్ల్యూ.యూ) అధ్యక్షుడు పి.చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం విడుదల చేసి ప్రకటనలో గత కొద్దిరోజులుగా యూనివర్సిటీ వర్కర్స్ ఉద్యోగ భద్రతపై వస్తున్న విషయాలపై ఆయన స్పందించారు...శాతవాహన విశ్వవిద్యాలయం 2008లో స్థాపించినప్పటి నుండి సేవలు అందిస్తున్నామని, ఎవరు కూడా తమని పట్టించుకోలేదని తెలియజేశారు. 2018 వరకు హైయిర్డ్ వర్కర్స్ గా సేవలు అందించామని, అనంతరం 2018 నుంచి జిల్లా కలెక్టర్ గేజిట్ ద్వారా సెల్ఫ్ హెల్ప్ గ్రూపులుగా ఏర్పాడి పనిచేస్తున్నామని చెప్పారు.. నాటి నుండి నేటి వరకు ఉద్యోగ భద్రత, ఈపీఎఫ్, ఈఎస్ఐ లాంటి ఏ విధమైన లబ్ది పొందకుండా గత 14 సంవత్సరాలుగా సేవలు అందిస్తున్నామన్నారు... ఇన్ని సంవత్సరాలు గడిచిన తరువాత సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ వర్కర్స్ పలుమార్లు చేసిన విజ్ఞప్తిని పరిశీలించి, అనంతరం ప్రస్తుత ఎస్.యూ వైస్ ఛాన్సలర్ సంకసాల మల్లేష్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.. ఏవిధంగా ఉద్యోగ భద్రత కల్పించవచ్చు అనే విషయాలను చర్చించి ప్రభుత్వానికి నివేదిక పంపించడం జరిగింది. దీంతో ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, మమ్ముల్ని ఔట్ సోర్సింగ్ విధానంలో భర్తీ చేసుకోవడానికి వీలుగా జీవో 1222 విడుదల చేసింది. కానీ కొంతమంది శాతవాహన విశ్వవిద్యాలయంలో ఏదో అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపణలు చేస్తూ, విషప్రచారం, తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కానీ ఆ వార్తల్లో ఎటువంటి వాస్తవం లేదు. అటువంటి వార్తలు విశ్వవిద్యాలయాలయ ప్రతిష్టకు భంగం వాటిల్లుతున్నదని, అభివృద్ధి కార్యక్రమాలకు తావులేకుండా పోతుందని ఈ ప్రకటన ద్వారా తెలియవరుస్తున్నాము. విశ్వవిద్యాలయంలో ఎలాంటి అక్రమాలు, అవినీతి లేదని, కొత్త నియమకాలు చేపట్టలేదని, ఎవరో కొంతమంది పనిగట్టుకొని చేస్తున్న దుష్ప్రచారంగా భావించాలని కోరుతున్నాము. గత 14 సంవత్సరాలుగా చాలిచాలని వేతనంతో బతుకు ఇడుస్తున్న మాకు ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారంగా వేతన స్థిరీకరణ జరుగుతున్నా సమయంలో ఈ విధంగా వార్తలు రావడం మా



మనోధైర్యంను క్రుంగదిస్తుందని తెలియజేస్తున్నాము. ప్రభుత్వం ఇచ్చిన జీవో మేరకు వర్కర్స్ కు ఈపీఎఫ్, ఈఎస్ఐ, సదుపాయంతో పాటు ఉద్యోగ భద్రత కలుగుతుందని మాత్రమే విశ్వవిద్యాలయ అధికారులు కష్టపడి జీవోను తీసుకురావడం జరిగింది. జీవో 1222కు సంబంధించి ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు(ఈసి మెంబర్స్) విభేదిస్తూ, ప్రశ్నిస్తున్నట్లుగా వివిధ పత్రికల్లో ప్రచారం చేస్తున్నారు. ఈ విషయం వార్తపత్రికల్లో ఎలావచ్చిందో తెలియజేయవలసిన బాధ్యత ఈసీ మెంబర్స్‌పై ఉంది... వారు వెంటనే స్పందించాలి, లేకపోతే వారి విజ్ఞతకే వదిలేస్తున్నాము. ఈ విషయాలు అన్ని కూడా విశ్వవిద్యాలయ ప్రతిష్టను దిగజార్చే విధంగా ఉండటమే కాకుండా, పేద, దళిత, బహుజన ఉద్యోగులకు, ఉద్యోగ భద్రత లేకుండా చేసే కుట్రగా మేము భావిస్తున్నాము. ఇటువంటి తప్పుడు ప్రచారాలతో ఉద్యోగ భద్రత కల్పించే మంచి ఉద్దేశం అగిపోయినట్లయితే మా జీవితాలే కాకుండా, మా కుటుంబాలు కూడా రోడ్డున పడే ప్రమాదం ఉందనే ఉద్దేశ్యంతో ప్రతీక ప్రకటన ద్వారా సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ వర్కర్స్ ఆవేదనను తెలియజేస్తున్నాము...ఈ దుష్ప్రచారాలను ఆల్ యూనివర్సిటీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ తరపున వ్యతిరేకిస్తూ, ఖండిస్తున్నామని ఆ ప్రకటనలో తెలియజేశారు.

# ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజం

**ప్రజాసేవే నా లక్ష్యం**
**కోర్టులోకి వస్తే స్వంత ఇంటిలాగా అనిపిస్తోంది**
**ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

ఎన్నికల్లో గెలుపోటములు సహజమని ఓటమి చెందానని కుంగిపోకుండా ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తానని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. నేను జగిత్యాల కోర్టులో న్యాయవాదిగా పని చేశానని మాజీమంత్రి,కాంగ్రెస్ సీనియర్ నేత, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి అన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రధాన న్యాయస్థానంలో నూతనంగా నిర్మించిన హాల్‌ను జీవన్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు.



న్యాయ స్థానంలో కావలసిన పనులు ఛాంబర్ ఫ్లోరింగ్ లిఫ్ట్ అదనపు అంతస్తు నిర్మాణం పనులకు నిధులు సమకూరేలా కృషి చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ నాకు గెలుపు ఓటములు సహజమని 2018 ఎన్నికల్లో ఓడిన తదుపరి పట్టభద్రుల ఎమ్మెల్సీగా అందరి సహకారంతో పార్టీలకు అతీతంగా నా గెలుపుకు సహకరించారు అని భవిష్యత్‌లో కూడా మీ సహకారం ఉంటుందని భావిస్తున్నానన్నారు. పెద్దలు, న్యాయ వాద సభ్యులు తెలిపిన విధంగా కోర్టు సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో పరిష్కరించ జరిగే సమస్యలను పరిష్కరించబడే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి హామీ ఇచ్చారు. బార్ అసోసియేషన్ సభ్యులు జిల్లా ప్రధాన న్యాయస్థానం మరమ్మత్తుల పనులకు నిధులు కేటాయిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు శ్రీపాల్‌రెడ్డి, బండ భాస్కర్‌రెడ్డి, తాండ్ర సురేందర్, గుంటి జగదీశ్వర్, అంజయ్య, మధు సూదన్‌రెడ్డి,బెత్తపు లక్ష్మణ్, శ్రీరాములు, శంకర్‌రెడ్డి, డబ్బు లక్ష్మారెడ్డి, రేవల్లె హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల దిగ్బంధనంలో మేడిగడ్డ

**- మేడిగడ్డకు తరలి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం**
**- ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల పరిశీలన**

*మంథని - ప్రభాతవార్త*

గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా లక్ష కోట్ల వ్యయంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులోభాగంగా మేడిగడ్డ బ్యారేజీ కుంగి పోయి కూలిపోవటానికి సిద్దంగా ఉండటంతో మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు మంత్రివర్గ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఉన్నతాధికారులు సందర్శనకు రావటంతో ఈ ప్రాంతం పోలీసుల దిగ్బంధనం లోకి వెళ్లింది. రోడ్డు మార్గాన హైదరాబాద్ నుండి మేడిగడ్డకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీతక్క, పొన్నం ప్రభాకర్, శ్రీనివాస్‌రెడ్డితో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రత్యేక బస్సుల్లో రావటంతో భూపాలపల్లి జిల్లా కేంద్రం నుండి పోలీసులు అడుగడుగునా భద్రత ఏర్పాట్లు చేశారు అటవీ ప్రాంతంలో ఉన్న మేడిగడ్డ బ్యారేజ్ వద్ద గత కొద్ది రోజుల నుండి పోలీసులు కూంబింగ్ నిర్వహిస్తున్నారు. ప్రతి కల్వర్టు వద్ద డాగ్‌స్క్వాడ్‌తో తనిఖీలు చేశారు. ఉమ్మడి వరంగల్‌జిల్లాలోని పోలీసులు మేడిగడ్డ సందర్శనకు రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు రావటంతో అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా బ్యారేజీ వద్ద పటిష్టవంతమైన ఏర్పాట్లు చేశారు. భూపాలపల్లి జిల్లా దాదాపు అటవీప్రాంతంలో ఉండటంతో పాటు సరిహద్దు ప్రాంతమైన మేడిగడ్డ వద్ద మరింత భద్రతను ఏర్పాటు చేశారు. మేడిగడ్డ బ్యారేజీ సందర్శనకు వచ్చిన ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు తిరిగి హైదరాబాద్‌కకు వెళ్లే వరకు పోలీసులు కంటిపైన కునుకు లేకుండా భద్రతా ఏర్పాట్లు చేశారు.

# బలహీన వర్గాలకు అన్యాయం

**బలహీన వర్గాల హక్కుల రక్షణలో బిఆర్ఎస్ విఫలం**
**గత పాలకులు చట్టాన్ని సాకుగా చూపి ఖాళీ అయిన స్థానాలు భర్తీ చేయకుండా మహిళలపై వివక్ష**
**జ్యోతి బాపూలే స్ఫూర్తిగా ఖాళీ అయిన స్థానాలు ఎందుకు భర్తీ చేయలేదు**
**బలహీన వర్గాలకు అండగా నిలిచేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే**
**సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా,స్థానిక సంస్థల చట్టంలో మార్పులు**
**త్వరలో జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్,**
**పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో బలహీన వర్గాలకు అన్యాయం జరిగిందని,రిజర్వేషన్లు ఉన్నప్పటికీ ఉపయోగించుకోలేని దుస్థితి గత బిఆర్ఎస్ పాలనలో జరిగిందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మండిపడ్డారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో సామాజికంగా మహిళలకు ప్రాధాన్యత కల్పించాలని స్వర్గీయ రాజీవ్‌గాంధీ 73,74 రాజ్యాంగ సవరణ ద్వారా స్థానిక సంస్థల్లో మూడో వంతు స్థానాలు రిజర్వేషన్ కల్పించారు.సాధారణంగా ఏ



పోస్టు ఖాళీ అయితే అదే వర్గానికి చెందిన వారిని ఆరు నెలల్లో నియమించాలి. జగిత్యాల మండల పరిషత్ చైర్ పర్సన్ మరణంతో అధ్యక్ష పదవి ఖాళీ ఏర్పడింది. జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ రాజీనామా చేయడంతో ఖాళీ ఏర్పడింది. మండల పరిషత్ అధ్యక్ష పదవిలో భర్తీ చేయక పోవడంతో మూడు సంవత్సరాలు ,మున్సిపల్ చైర్‌పర్సన్ పదవిలో ఏడాది కాలంగా అగ్రవర్ణాలకు చెందిన వ్యక్తులు కొనసాగుతున్నారు. ఖాళీ అయిన స్థానాలు భర్తీ చేయక పోవడంతో మహిళలకు కేటాయించిన రిజర్వేషన్, హక్కులు కోల్పోతున్నారు. ఖాళీ అయిన స్థానాన్ని భర్తీ చేయక పోవడం మహిళలపై వివక్ష చూపడమేనని ఉద్ఘాటించారు. స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కెసిఆర్, కెటిఆర్‌కు అత్యంత సన్నిహితుడు చట్టంలో మార్పు చేయించి,మున్సిపల్ చైర్ పర్సన్, మండల పరిషత్‌లో అధ్యక్ష స్థానం ఎందుకు భర్తీ చేయలేదు అని పేర్కొన్నారు. ఖాళీలు భర్తీ చేయడానికి ఎటువంటి చర్యలు చేపట్టలేదు. బలహీన వర్గాలకు కేటాయించిన స్థానంలో బలహీన వర్గాలు రిజర్వేషన్ హక్కులు కోల్పోతున్నారని అన్నారు. బలహీన వర్గాలకు రాజ్యాంగం కల్పించిన హక్కుల రక్షణ స్థానిక ప్రజా ప్రతినిధుల బాధ్యత, జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్, జగిత్యాల రూరల్ మండల పరిషత్‌లో బిఆర్ఎస్ ఆధిక్యం ఉండి కూడా బలహీన వర్గాలకు కేటాయించిన స్థానం భర్తీ చేయాలనే ఆలోచన ఎమ్మెల్యేకు లేదన్నారు. సామాజిక వెనకబాటుతనాన్ని ఆధారంగా ఏర్పాటు చేసిన రిజర్వేషన్లలో ఉన్నతవర్గం అధికారం అనుభవిస్తుంటే ఇన్నాళ్లు ఎం చేశారు.ఎందుకు భర్తీ చేయలేదు. జ్యోతి బాపూలే విగ్రహం పెట్టాలని చెబుతున్న వారు మహిళలకు కేటాయించిన హక్కులు కల్పించడంలో ఎందుకు చొరవ చూపడం లేదని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో కుల గణన చేపట్టి,బలహీన వర్గాల ప్రజల హక్కుల రక్షణ కోసం రిజర్వేషన్లు పున: సమీక్షించి,25 శాతం నుండి 40 శాతం పెంచేందుకు కృషి చేస్తున్నాం. చైర్‌పర్సన్, మండల పరిషత్ అధ్యక్ష పదవి భర్తీ చేయకుండా అడ్డుగా ఉన్న నిబంధనలను మార్చాలని సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగానే మార్పులు, చేయాలని అధికారులను ఆదేశించి మార్పు చేశారని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో బడుగు బలహీన వర్గాలకు ఎన్నో రకాలుగా అన్యాయం జరిగిందని, కాంగ్రెస్ పాలనలో బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన జరుగు తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు గిరి నాగ భూషణం,కల్లపల్లి దుర్గయ్య,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్‌రెడ్డి, బండ శంకర్,గుంటి జగదీశ్వర్, కొత్త మోహన్,గాజుల రాజేందర్, మన్సూర్, పుప్పాల అశోక్ కుమార్, అల్లాల రమేష్‌రావు, మామిడిపెల్లి మహిపాల్,కర్నే భూమారెడ్డి, చాంద్‌పాషా, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 16న గ్రామీణ భారత్ బంధులో పాల్గొంటాం

**జిల్లా కలెక్టర్‌కు ఏఐటియుసి సమ్మె నోటీస్**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



ఈనెల 16న దేశ వ్యాప్తంగా జరిగే కార్మికుల సమ్మె, గ్రామీణ భారత బంధులో మేము సైతం పాల్గొంటామని గిద్దంగుల హమాలి లేబర్ కాంట్రాక్టు సహకార సంఘం సభ్యుల పక్షాన ఏఐటియుసి నాయకులు మంగళవారం కలెక్టరేట్ ఏఓకు సమ్మె నోటీస్ అందజేశారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతు,ప్రజా,కార్మిక,రైతు కూలీల వ్యతిరేక విధానాలకు నిరసనగా జాయింట్ ప్లాట్‌ఫార్మ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్,కార్మిక,వివిధ రకాల ఉద్యోగ సంఘాలు అఖిల భారత స్థాయిలో కార్మిక సమ్మెతో పాటు గ్రామీణ భారత్ బంధు పాటించాలని పిలుపునిచ్చాయని ఏఐటియుసి నాయకులు శ్రీగాధ దేవదాసు,వెన్న మహేష్‌లు తెలిపారు.అందుకు గిద్దంగుల సంస్థ కార్మికులం సైతం సమ్మెలో పాల్గొంటున్నామని అధ్యక్షులు జాడి తిరుపతి, దుర్గయ్య, శ్రీనివాస్‌లు ఏఓకు ఇచ్చిన సమ్మె నోటీసులో పేర్కొన్నారు.

## జెఈఈ మెయిన్స్ ఫలితాల్లో పారమిత-క్షేత్ర విద్యార్థుల జయకేతనం

*కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:*

నగరంలోని పద్మనగర్‌లో పారమిత-క్షేత్ర కళాశాల విద్యార్థులు జెఈఈ మెయిన్స్‌లో ప్రభంజనం సృష్టించారు. అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ, ఐఐటి జెఈఈ మెయిన్స్ ఫలితాల్లో రెండు విద్యా సంవత్సరంలోను నర్మల కృష్ణతేజ 98.63, ఎం.దినేష్ రెడ్డి 96.79, జి.మనస్విని 96.47 పర్సంటైల్‌తో జేఈఈ అడ్వాన్స్‌కు అర్హత సాధించి తెలుగు రాష్ట్రాల్లోనే అత్యుత్తమ ప్రతిభ కనబరిచి తమ సత్తా చాటారు. 2024 ఏప్రిల్‌లో జరగబోయే జెఈఈ మెయిన్స్ సెషన్ 2లో మరింత ధృఢ సంకల్పంతో అద్భుత ఫలితాలు సాధిస్తారని విద్యార్థులు, అధ్యాపక బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పారమిత పాఠశాల చైర్మన్ డాక్టర్ ఈ.ప్రసాదరావు మాట్లాడుతూ.. దృఢమైన అభ్యాసం, పర్యవేక్షణ విజయానికి కారణమని, అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, అధ్యాపక బృందాన్ని అభినందించారు.

## కొండగట్టుకు అంజన్న దర్శనానికి పోటెత్తిన భక్తులు

*మల్యాల, ప్రభాత వార్త:*



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి దర్శనానికి మంగళవారం పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. దీంతో ఆలయ పరిసరాలు భక్తుల రద్దీతో పోటెత్తాయి. సమ్మక్క జాతర నేపథ్యంలో శ్రీ ఆంజనేయ స్వామి వారిని భక్తులు దర్శించుకుని వెళ్లడం ఆనావాయితీ, దీంతో రాష్ట్ర నలుమూలాల నుండి భక్తులు ప్రత్యేక వాహనాలలో కొండపైకి చేరుకుని శ్రీ స్వామివారి దర్శనానికి బారులు తీరారు. ప్రత్యేక దర్శనం కూడా ఏర్పాట్లు చేసినప్పటికి ఆలయంలో భక్తుల రద్దీ వల్ల స్వామివారి దర్శనానికి గంట సేపు సమయం పట్టింది. కాగా వై జంక్షన్ వద్ద వాహనాల తాకిడి ఎక్కువ ఉండడంతో భక్తులు అవస్థలు పడ్డారు.

## నేడు నూకపల్లి జ్ఞాన సరస్వతి ఆలయంలో వసంత పంచమి వేడుకలు

*మల్యాల, ప్రభాత వార్త:*

మల్యాల మండలం నూకపల్లి ఎత్తైన గుట్టల మధ్య వెలిసిన జ్ఞాన సరస్వతి ఆలయంలో ఈనెల 14 న బుధవారం వసంత పంచమి వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం ఆలయంలో సుప్రభాతం, గణపతి పూజ, అర్చనలు, అభిషేకాలతో పాటు చిన్నారులకు అక్షరాభ్యాసాలు, విజయ కంకణ ధారణ అనంతరం మహా అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు, మహోత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని వారు కోరారు.

# మాజీ మంత్రి కెటిఆర్ కాన్వాయ్ మీద యూత్ కాంగ్రెస్ నాయకులు కోడిగుడ్లతో దాడి





నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:

నల్లగొండ పట్టణాల్లో బిఆర్ఎస్ కృష్ణా నది జలాలలో తెలంగాణ హక్కుల పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న ఛలో నల్లగొండ కార్యక్రమాలు పాల్గొనడానికి వస్తున్న టిఆర్ఎస్ వర్కింగ్‌ప్రెసిడెంట్ మాజీ మంత్రి కెటిఆర్ పయనిస్తున్న కాన్వాయ్ మీద యూత్ కాంగ్రెస్ నాయకులు కోడి గుడ్లతో దాడి చేశారు. ఈ సందర్భంగా జిల్లాకు తీవ్ర అన్యాయం చేసిన టిఆర్ఎస్ నాయకులు జిల్లాలో ఏ మొహం పెట్టుకొని సభలు నిర్వహిస్తున్నారని కెటిఆర్ గో బ్యాక్ అంటూ పెద్ద ఎత్తున నినదిస్తూ తమ నిరసనను తెలియజేశారు. జిల్లా ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నల్లగొండ అధ్యక్షులు షేక్ జహంగీర్‌బాబా, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎండి సల్మాన్, కీర్తి, జహంగీర్, నందిని, శంకర్, గాలి నాగరాజు, ఆనంద్, అజారుద్దీన్, ఇర్ఫాన్, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## జెఈఈ మెయిన్‌లో ఎంఎస్ఆర్ సెంట్రల్ స్కూల్ విద్యార్థి ప్రతిభ

ప్రభాతవార్త సూర్యాపేట



జిల్లాలోని దూరజ్‌పల్లిలోని ఎంఎస్ఆర్ సెంట్రల్ స్కూల్లో పదవ తరగతి వరకు సీబీఎస్ఈ సిలబస్‌లో చదివిన మరియు విజయవాడలో కేకేఆర్ హ్యాపీ వ్యాలీ స్కూల్లో ఇంటర్మీయట్ చదువుతున్న విద్యార్థి డేనియల్ నిస్సి నేడు విడుదల చేసిన జెఇఇ మెయిన్స్‌లో అసామాన్యమైన ప్రతిభను ప్రదర్శించి 99.425 పర్సంటైల్ మార్కులు సాధించడంపట్ల పాఠశాల కరస్పాండెంట్ కొల్లు శ్రీనివాస్, ప్రధానాచార్యులు ప్రభాకర్, ఉపాధ్యాయులు అభినందనలు అందజేశారు.

## జెఈఈ మెయిన్‌సలో జయ విద్యార్థుల విజయభేరి

ప్రభాతవార్త సూర్యాపేట



జె.ఇ.ఇ మెయిన్స్-2024 పరీక్షా ఫలితాలలో జయ జూనియర్ కళాశాల సూర్యాపేట మొదటి బ్యాచ్లోనే 21 మంది విద్యార్థులు ఆల్ ఇండియా జాతీయ స్థాయిలో 90 ఆ పైన పర్సంటైల్స్ సాధించారని కళాశాల కరస్పాండెంట్ జయవేణుగోపాల్ తెలిపారు. కె.వెంకటేష్ 99.75,జి.చందన 99.56, యం.హర్షిణి 98.97,కె.సిద్ధార్థన్ 98.57, ఒ.విష్ణుతేజ 97.90, కె.సాయిశివరంజన్‌రెడ్డి 97.64,కె.గౌతమ్97.36, యస్.దీక్షిత 97.21, టి.శ్రీలక్ష్మి 96.71, కె.అభిజిత్ 96.65, యం.లాస్యశ్రీ 95.89, కె.వివేక్‌రెడ్డి 95.41, వై.రామ్‌చరణ్ 95.24 పర్సంటైల్లతో పాటు 21 మంది విద్యార్థులు 90 ఆపైన పర్సంటైల్ సాధించారన్నారు. ఈసందర్భంగా ప్రతిభను కనపరిచిన విద్యార్థులను, కృషి చేసిన అధ్యాపక బృందాన్ని కరస్పాండెంట్ జయవేణుగోపాల్, డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతిలు అభినందించారు.

## గుడిపేట లో సిసి రోడ్డు నిర్మాణ పనులపై గ్రామస్థుల అభ్యంతరం

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలం గుడిపేట గ్రామంలో హనుమాన్ల గుడి నుండి ప్రారంభించిన సిసి రోడ్డు పనులను గ్రామస్థులు అభ్యంతరం తెలుపుతున్నారు. ఈ దారిలో ప్రతి సంవత్సరం వర్షాకాలం నడుములోతు ఒర్రె నీరు ప్రవాహం వల్ల ఇప్పటికే ఇరువైపులా ఉన్న ఇండ్ల ప్రజలు అవస్థలు పడుతున్నామని, ప్రస్తుతం ఎటువంటి డ్రైనేజీలను నిర్మించకుండా నేరుగా సిసి రోడ్డు వేయడం వల్ల ఒర్రె నీటి ప్రవాహం వల్ల అది కొట్టుకుపోయే ప్రమాదం ఉందని పలువురు గ్రామస్థులు మంగళవారం పనులను అడ్డుకున్నారు. ప్రజలకు సౌకర్యం కలిగే విధంగా డ్రైనేజీలను నిర్మాణం చేపట్టిన అనంతరం సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని గ్రామానికి చెందిన గోనే వరకురాం ఇంజనీరింగ్ అధికారులను కోరారు. గుత్తేదారు ఏకపక్షంగా తమ ఇండ్ల ముందు కందకాలను తవ్వి ఇబ్బందులకు గురి చేస్తున్నారని, సిసి రోడ్డు పనులు చేపట్టడం పట్ల ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా డ్రైనేజీ నిర్మాణం చేపట్టి సిసి రోడ్డు వేయాలని వారు అధికారులు కోరారు.

## రేషన్ షాప్‌లకు చేరిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బ్యానర్లు

గంభీరావుపేట, ప్రభాతవార్త:




కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో కూడిన ఫ్లెక్సీ బ్యానర్లు గంభీరావుపేట మండలంలోని పలు రేషన్ షాప్ డీలర్లకు అందాయి. మండలంలోని ప్రతి నెల ఉచిత బియ్యం పంపిణీ చేసే రేషన్ షాప్‌లకు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో కూడిన బ్యానర్లు మండలంలోని 29 రేషన్ షాప్‌లకు చేరుకున్నాయి. గత పదేళ్లలో రేషన్ షాప్‌ల ద్వారా సబ్సిడీ బియ్యం అందిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఫ్లెక్సీతో కూడిన బ్యానర్లు, రాష్ట్రంలోని ప్రభుత్వ మార్పుతో రేషన్ షాప్‌ల ద్వారా ఆయా ప్రభుత్వాలు అందించే సబ్సిడీ బియ్యం బ్యానర్లు ఇక నుంచి కనిపించనున్నాయి.

## వాట్సప్ గ్రూపుల్లో కిడ్నాప్ వదంతులు సృష్టిస్తే కఠిన చర్యలు

చిగురుమామిడి ఎస్సై బండి రాజేష్

చిగురుమామిడి, ప్రభాతవార్త



సోషల్ మీడియాలైన వాట్సప్, ఫేస్‌బుక్‌తో బాటు ఇతర సామాజిక మాధ్యమాల్లో చిన్న పిల్లలను కిడ్నాప్ చేశారని వదంతులు గానీ ఆధారాలు లేని అసత్యపు సమాచారాలు, తప్పుడు పోస్టులు చేసి ప్రజలను భయాందోళనలకు, అయోమయానికి గురి చేసినట్లు రుజువైతే వారిని గుర్తించి వారిపై చట్ట ప్రకారంగా కఠిన చర్యలు తీసుకుంటామని చిగురుమామిడి పోలీస్ శాఖ హెచ్చరిస్తున్నట్లు ఎస్సై బండి రాజేష్ మంగళవారం రోజున విలేకలు సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ చిగురుమామిడి మండలంలో ఒప్పటి వరకు ఎలాంటి కిడ్నాప్ ప్రయత్నాలు జరగలేదని, ప్రజలు పుకార్లు నమ్మవద్దని, ఒకవేళ ఎవరైనా మీ గ్రామంలో అనుమానితులు కనిపిస్తే వెంటనే అట్టి సమాచారాన్ని పోలీస్ స్టేషన్‌కు గానీ లేదా 100కు గానీ డయల్ చేసి సమాచారం ఇస్తే తక్షణమే స్పందిస్తామని, ప్రజల భద్రతే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తమని ఎస్సై బండి రాజేష్ అంటున్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన అజ్మతుల్లా

గంభీరావుపేట, ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అజ్మతుల్లా హుస్సేని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సోమవారం రాత్రి మర్యాదపూర్వకంగా కలిశారు. ముఖ్య మంత్రికి పుష్పగుచ్ఛం అందచేసి శాలువాతో సన్మానించారు. వక్ఫ్ బోర్డు చైర్మన్‌గా అజ్మతుల్లా హుస్సేనిని నియమించాలని ప్రభుత్వం ప్రకటించడంతో సీఎంను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థి దశ నుండి అజ్మతుల్లా ఉమ్మడి రాష్ట్రంలో ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడిగా పనిచేశారు. కాంగ్రెస్ విభాగంలో కీలకనేతగా పార్టీకి సేవలందించారు.

## ప్రమాదవశాత్తు వంట గ్యాస్ స్టవ్ మంటలు అంటుకొని వ్యక్తి మృతి

వలిగొండ ప్రభాతవార్త:

మండలంలోని మొగిలిపాక గ్రామానికి చెందిన పబ్బు ఐలయ్య వంట గ్యాస్ స్టవ్ ముట్టిస్తుండగా ప్రమాదవశాత్తు మంటలు అంటుకొని గాయాలు కాగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందగా మంగళవారం స్థానిక బీఆర్ఎస్ నాయకుడు ముద్దసాని కిరణ్ కుమార్ రెడ్డి అతని పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి అంత్యక్రియ ఖర్చుల నిమిత్తం రూ.15వేలను ఆర్థిక సాయం అందించారు.

## జాతీయ రహదారి భూసేకరణపై సమావేశం

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఓడేడు గ్రామంలో జాతీయ రహదారి నెంబర్ 163జి నిర్మాణం కోసం చేస్తున్న భూసేకరణలో భాగంగా మంథని ఆర్డీఓ వి.హనుమ నాయక్ మంగళ వారం సమావేశాన్ని నిర్వహించారు. ఓడేడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఓడేడు గ్రామంలో భూసేకరణకు సంబంధించి, అవార్డు విచారణ చేపట్టారు. ఈ సమావేశంలో భూమికి నష్టపరిహారం ఆర్ఎఫ్‌టిఎస్ఎ ఆర్ఆర్ 2013 చట్టం ప్రకారం చెల్లించడం జరుగుతుందని ఆర్డీఓ తెలిపారు. సమావేశంలో రైతులు అడిగిన ప్రశ్నలకు ఆర్డిఓ సమాధానం చెప్పారు. జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా చేపట్టే భూసేకరణకు రైతులు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో తహశీల్దార్ పి.సుమన్, మాజీ సర్పంచ్ బక్కారావు, ఎంపిటిసి కిషన్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ భవానీ ప్రసాద్, ఆర్ఐ శ్రీధర్, భూనిర్వాసితులు, ప్రజలు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త



# మహాశివ రాత్రి జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

వేములవాడ, ప్రభాతవార్త.

వచ్చే నెల 7 నుంచి 9వ తేదీ వరకు నిర్వహించే మహాశివరాత్రి జాతర సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం వేములవాడ పట్టణంలో అదనపు కలెక్టర్ పి.గౌతమీతో కలిసి జిల్లా కలెక్టర్ పర్యటించారు. మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను, గుడి చెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులను, గ్రంథాలయ భవన నిర్మాణ పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. మహాశివరాత్రి జాతర సందర్భంగా దేవస్థానానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని అన్నారు. పారిశుద్ధ్యనిర్వహణ సక్రమంగా జరిగేలా పర్యవేక్షణ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మహాశివరాత్రి జాతరలోగా గుడి చెరువు ప్రాంగణంలో 90లక్షల రూపాయలతో నిర్మిస్తున్న శివార్చన స్టేజ్ పూర్తి చేయాలని అన్నారు. నిర్మాణ పనుల్లో జాప్యం తగదని, సాంస్కృతిక



కార్యక్రమాల నిర్వహణకు శివార్చన స్టేజ్‌ను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. 12 కోట్ల రూపాయలతో చేపడుతున్న గుడి చెరువు అభివృద్ధి సుందరీకరణ పనులపై ప్రత్యేక దృష్టి సారించి, నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని పర్యాటక శాఖ అధికారులను ఆదేశించారు. ఇప్పటి వరకు ఎంత మేరకు పనులు పూర్తయ్యాయిఅనే వివరాలను ఆరా తీశారు. సివిల్ పనులు పూర్తయ్యాయని, రెయిలింగ్ పనులు కొనసాగుతున్నాయని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. వేములవాడ తహశీల్దార్ కార్యాలయ సమీపంలో పాఠకులు, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థుల సౌకర్యార్థం 1.45 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న గ్రంథాలయ భవన నిర్మాణ పనులను కలెక్టర్ క్షేత్ర



స్థాయిలో రిశీలించారు. పనుల పురోగతి వేగం పెంచి, రాబోయే నెల రోజుల్లోగా గ్రంథాలయ భవనాన్ని సిద్ధం చేయాలని సూచించారు. అదేవిధంగా వేములవాడ పట్టణంలో తెలటంగాణ తల్లి చౌరస్తా నుంచి కోర్టు బస్టాండ్ వరకు 600 మీటర్ల మేర 4 వరుసల రహదారి విస్తరణ, డ్రైనేజీ నిర్మాణం, రోడ్డుపై లేయర్ పనులను చేపట్టి, మహాశివరాత్రి జాతరలోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సందర్శనలో పంచాయతీ రాజ్ ఈఈ సూర్య ప్రకాష్, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ అధికారి అన్సారీ, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, తహశీల్దార్ మహేష్ కుమార్, ఆలయ ఈఈ రాజేష్, పర్యాటక శాఖ ఎఈ జీవన్ రెడ్డి తదితరులున్నారు.

## సమస్యల పరిష్కారంలో దళితులకు అండగా ఉంటాం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, విదా ్య పరంగా, సాంస్కృతిక పరంగా దళితులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో వారికి అండగా ఉంటామని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సీనియర్ జర్నలిస్ట్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు అన్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం వెంకట్రావ్‌పల్లి (కేకే నగర్) గ్రామ శాఖ నిర్మాణ కమిటీ బాధ్యులు బూడిద సమ్మయ్య, మేకల సురేష్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి యైటింక్లయిన్‌కాలనీఓలని సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దళిత వర్గాలు ఇంకా కుల వివక్షకు గురవుతున్నారని, వెంకట్రావ్‌పల్లి గ్రామ పరిధిలోని కేకే నగర్‌కు చెందిన కండె లక్ష్మయ్యపై అదే ప్రాంతం బిసి కులానికి చెందిన బుర్ర ముత్యాలు, కండే లక్ష్మయ్య మాదిగ కులం పేరుతో గ్రామ పంచాయతీ ఆఫీసులో అధికారులు, ప్రజలందరి సమక్షంలో కులం పేరుతో దూషించి, తిట్టి, కొట్టిన సంఘటనే ఉదాహరణ అని అన్నారు. ఈ విషయంపై కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా



వెంకట్రావ్‌పల్లి గ్రామ శాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బోగే వెంకటేష్, ఉపాధ్యక్షులుగా చిత్తరి సతీష్, మంతెన రాజయ్య, భావనల వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శిగా బూడిద ఓదెలుతోపాటు పలువురిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు కాంపల్లి సతీష్, మంతెన లింగయ్య, సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆర్జీ 2 ఉపాధ్యక్షులు బొక్కల శ్రీనివాస్, షీ టీం మెంబర్ సరోజిని తదితరులున్నారు.

## మైనింగ్ స్టాఫ్‌కు సూటబుల్ జాబ్ ఇవ్వడం కోసం మెడికల్ పరీక్షలకు పిలిచిన యాజమాన్యం

గోదావరిఖని, ప్రభాతవార్త.

మైనింగ్ సూపర్ వైజర్లకు సూటబుల్ ఉద్యోగాల విషయంలో ఇప్పటికే చాలా ఆలస్యమయిందని, చివరకు ఫిబ్రవరి19న వారికి మెడికల్ ఫిట్ చేసిన తరువాత ఆర్డర్లు ఇవ్వబడుతాయని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్ష, కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్‌కుమార్ తెలిపారు. ఎఐటియుసి కృషి ఫలితంగానే ఇది సాధ్యమైందని వారు పేర్కొన్నారు.

సింగరేణిలో ఏదేనీ కారణాల చేత మైనింగ్ స్టాఫ్ అండర్ గ్రౌండ్‌లో అన్‌ఫిట్ ఐతే సరే ఫేస్‌లో సేమ్ డిసిగ్నేషన్ ఇవ్వాలని మైనింగ్ స్టాఫ్ గత కొన్ని సంవత్సరాలుగా చేసిన పోరాట ఫలితం, గుర్తింపు సంఘం ఎఐటియుసి కృషితో 18 మంది మైనింగ్ స్టాఫ్‌కు ఈ నెల 19న కొత్తగూడెం మెయిన్ ఆసుపత్రిలో మెడికల్ ఎగ్జామ్‌కు హాజరు



కావాలని, వారికి సర్ఫేస్‌లో సేమ్ డిసిగ్రేషన్ ఇవ్వబడుతుందని యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోశం, బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్, మైనింగ్ స్టాఫ్ నాయకులు మిట్టపల్లి శంకర్, నాయకులు ఎస్.వెంకట్ రెడ్డి, పెర్క మహేందర్‌లు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. సింగరేణి యాజమాన్యం కార్మిక సంఘాలతో 2022 ఏప్రిల్ 19న చేసుకున్న ఒప్పందం ప్రకారం వారికి సూటబుల్ జాబ్ ఇవ్వాల్సి ఉండగా, ఇవ్వకపోవడం మూలంగా ఆ ఒప్పందంను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎఐటియుసి ఆధ్వర్యంలో కొత్తగూడెంలో హెడ్ ఆఫీస్ ముట్టడి జరిగిందని, దీని ఫలితమే నేడు సింగరేణిలో 18 మంది మైనింగ్ స్టాఫ్, ఈఅండ్ఎం సూపర్ వైజర్లకు అండర్ గ్రౌండ్‌లో అన్‌ఫిట్ ఐతే సర్ఫేస్‌లో సూటబుల్ జాబ్ ఇవ్వడం కోసం ఈ నెల 19న కొత్తగూడెం మెయిన్ ఆసుపత్రిఓల జరిగే మెడికల్ ఎగ్జామ్‌కు హాజరు కావటానికి యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసిందని, దీని గురించి గుర్తింపు సంఘం ఎఐటియుసి నాయకులు కృషి చేశారని, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అట్లాగే భవిష్యత్‌లో ఎలాంటి కండిషన్‌లు లేకుండా అండర్ గ్రౌండ్‌కు అన్‌ఫిట్ అయితే బేషరతుగా సర్ ఫేస్‌లో సేమ్ డిసిగ్రేషన్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

## ముఖ్యమంత్రిని కలిసిన పరకాల ఎసిపి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని పరకాల ఎసిపి ఏదుల కిషోర్ కుమార్ మంగళవారం కలిశారు. మేడిగడ్డ పర్యటన కు వచ్చిన రేవంత్ రెడ్డిని పరకాలలోని ఎన్ఎస్ఆర్ హోటల్‌లో ఎసిపి ఎదుల కిషోర్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.



## ఫీజులు సకాలంలో చెల్లించి సహకరించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

మరింత మెరుగైన సేవలందించడానికి ఇంటి పన్నులు, నల్లా బిల్లులు, లైసెన్స్ ఫీజులు సకాలంలో చెల్లించి, సహకరించాలని రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సిహెచ్.నాగేశ్వర్ కోరారు. మరోకొద్ది రోజుల్లో 2023-24 ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో పన్ను వసూళ్లలో పురోగతి సాధించానికి స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నట్లు తెలిపారు. పన్నులు చెల్లించడానికి గడువు తేదీ దాటిపోయిన నేపథ్యంలో జరిమానాతో సహా వసూలు చేస్తున్నట్లు తెలిపారు. మొండి బకాయిదారుల ఆస్తులు జప్తు చేయడంతోపాటు చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

## బద్ది పోచమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు



వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ బద్ది పోచమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు క్యూలైన్లలో బోనాలు నెత్తిన పెట్టుకొని భక్తులు బారులు తీరారు. నైవేద్యం వండుకొని బోనం నెత్తిన పెట్టుకొని ఆట పాటలతో అమ్మవారి ఆలయానికి చేరుకొని భక్తులు బోనాలు సమర్పించుకున్నారు. బద్ది పోచమ్మకు భక్తులు ఒడి బియ్యం, కల్లు శాఖ పెట్టి మొక్కులను తీర్చుకున్నారు. భక్తుల రద్దీతో బద్ది పోచమ్మ ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. అమ్మవారి దర్శనానికి 4గంటల సమయం పట్టింది.

## రాజన్నను దర్శించుకున్న మధ్యప్రదేశ్ బిజెపి ఇన్‌ఛార్జి మురళీధర్ రావు



వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని మంగళవారం మధ్యప్రదేశ్ రాష్ట్రం బిజెపి ఇన్‌ఛార్జి మురళీధర్ రావు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. స్వామివారికి మొక్కులు చెల్లించుకొని గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం ఇవ్వగా, ఆలయ అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, పట్టణ అధ్యక్షులు రేగుల సంతోష్‌బాబు, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామీణ బంద్ సమ్మెలో పాల్గొనండి



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశ వ్యాప్తంగా ఈ నెల 16న జరిగే గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టియు అనుబంధ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో యైటింక్లయిన్‌కాలనీ జోన్ వన్ ఎన్‌సి క్వార్టర్ ఏరియా సెక్షన్‌లో సమ్మె, గ్రామీణ బంద్ వాల్ పోస్టర్లను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.అశోక్ మాట్లాడుతూ 44 లేబర్ చట్టాలను నాలుగు కోడులుగామార్చడాన్ని, రైతు వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా ఈ బంద్, సమ్మెలో కార్మికులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎ.రమేష్, సిహెచ్.దుర్గేష్, జి.లింగయ్య, బి.సమ్మయ్య, బి.శంకరమ్మ, సుభద్ర, రాజబాబు, లక్ష్మి తదితరులున్నారు.

# నల్లగొండ కెసిఆర్ బిఆర్ఎస్ సభకు భారీగా తరలిన జనం

*హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*

మంగళవారం నల్లగొండ జిల్లాకేంద్రంలో కృష్ణా నదీ జలాల హక్కుల పరిరక్షణ పేరుతో బిఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సిఎం కెసిఆర్ నేతృత్వంలో నిర్వహిస్తున్న సభకు హుజూర్‌నగర్ మండలం నుంచి పలు గ్రామాల కార్యకర్తలు, నాయకులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా మండలంలోని గోపాలపురం వద్ద నల్లగొండకు వెళ్లే వాహనాలకు జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి జెండా ఊపి కార్యక్రమం ప్రారంభించారు. జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి మాట్లాడుతూ 10 సంవత్సరాల బిఆర్ఎస్ పార్టీ పాలనలో కృష్ణానది జలాలలో తెలంగాణ వాటా కోసం కేంద్రంతో పోరాటం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అందుకు భిన్నంగా కృష్ణా జలాల హక్కులను కేంద్రానికి ధారాదత్తం చేసి తెలంగాణ రైతులను మోసం చేస్తున్నట్లు విమర్శించారు. కృష్ణానది జలాల విషయంలో బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ ముందు అధికారంలో ఉన్న ప్రభుత్వం న్యాయమైన నదిజలాల కోసం పోరాడాలని కెఆర్ఎంబికి ప్రాజెక్టులు అపజెప్పే నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సాగర్ ఆయకట్టు రైతుల సంక్షేమంకోసం నల్లగొండలో



మాజీ సిఎం కెసిఆర్ సభ నిర్వహిస్తున్నారని నల్లగొండ జిల్లాతోపాటు రాష్ట్రం నలుమూలల నుంచి రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలి వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం ఎంపిటిసి చీకూరి రాజారావు, గ్రామశాఖ అధ్యక్షులు షేక్ హుస్సేన్‌మియా, వీరబాబు, వార్డ్ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# సేవాలాల్ జయంతి వేడుకల సమీక్ష

*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనున్న గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించేందుకు రెవిన్యూ డివిజన్‌లోని తహసిల్దార్లు, గిరిజన నాయకులతో ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి సమీక్ష సమావేశం మగళవారం హుజూర్‌నగర్ తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించారు. ప్రభుత్వం




ఈనెల 15న శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని సంబంధిత అధికారులు, నాయకులు జయంతి వేడుకలలో పాల్గొని విజయవంతం చేయాలని ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం సంత్ సేవా లాల్ మహారాజ్ ఉత్సవ కమిటి ఎన్నిక చేయడం జరిగింది. కమిటి కన్వీనర్‌గా ధరావత్ నవీన్ నాయక్, సెక్రటరీగా తేజానాయక్, ట్రెజరర్‌గా బాణోతు భాస్కర్ నాయక్‌లను ఎన్నిక చేశారు. ఈ కార్యక్రమంలో మేళ్లచెరువు, మఠంపల్లి, గరిడేపల్లి, చింతలపాలెం, తహసిల్దార్లు పి.జ్యోతి, ఎల్.మంగ, బండ కవిత, సురేందర్‌రెడ్డితో పాటు డిప్యూటి తహసిల్దార్ పి.కమలాకర్, అధికారులు నర్సయ్యతోపాటు గిరిజన నాయకులు పాల్గొన్నారు.

# కెసిఆర్ చిత్రటాన్ని కుర్చీలో కూర్చోబెట్టి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన

*నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:*

నల్లగొండ పట్టణంలోని గడియారం సెంటర్‌లో కెసిఆర్ చిత్రపటాన్ని కుర్చీలో కూర్చొబెట్టి కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటి అధ్యక్షులు గుమ్మల మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గుమ్మల మోహన్‌రెడ్డి డిసిసి అధ్యక్షుడు శంకర్‌నాయక్‌లు మాట్లాడుతూ గడిచిన 10ఏండ్ల కాలంలో రాష్ట్రంలో జిల్లా ప్రజలు కెసిఆర్ పాలనలో తీవ్ర అన్యాయానికి గురి అయ్యారని సాగు, తాగునీటి ప్రాజెక్టులను నిర్వీర్యం చేసి ఆంధ్రాకు న్యాయం చేశారని ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ప్రసారం చేశారు. నల్లగొండ సెంటర్‌లో కుర్చి వేసుకొని నల్లగొండని అభివృద్ధి చేస్తా అని మాయమాటలు చెప్పారని ఏ మొహం పెట్టుకొని నల్లగొండకు వస్తున్నారని ఈ సందర్భంగా వారు ప్రశ్నించారు. రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్ మాట్లాడుతూ కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్



బోర్డుపై నల్లగొండ బిఆర్ఎస్ పార్టీ చేపడుతున్న సభలో పస లేదని కెఎంఆర్‌బిని రాష్ట్ర పరిధిలో ప్రభుత్వం ఆధీనంలో ఉంటుందని అసెంబ్లీలో తీర్మానం చేయడంతో ఎం మాట్లాడాలో తెలియని అయోమయంలో కెసిఆర్ పడ్డారని ఎద్దేవా చేశారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భక్త మార్కండేయ జయంతి ఉత్సవాలు

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త;** మండలంలోని నెమ్మాని గ్రామంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శ్రీ భక్త మార్కండేయ జయంతి ఉత్సవాలు ఆలయ అర్చకులు గుండెపూడి జానకి రామశర్మ , సహాయార్చకులు ఉత్తరపల్లి నరసింహాచార్యుల అర్చకత్వం లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు పెండం కృష్ణమూర్తి, మాజి సర్పంచ్ కేమ పరమేశం, నార్కట్‌పల్లి పట్టణ అధ్యక్షుడు గర్దాసు వెంకటేశ్వర్లు, కోట నరేష్, నామని ప్రభాకర్, ప్రభా కర్, మిరియాల రంగయ్య, గిరి, చిట్టిపోలు వెంకటేశ్వర్లు, నామని కరుణా కర్, చిటుపూలు ఉపేందర్, పిరికిపండ్ల స్వామి పాల్గొన్నారు.



# ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ప్రారంభం

*వలిగొండ ప్రభాతవార్త:*



భువనగిరిలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రాన్ని మంగళవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తెలంగాణ రీజనల్ డైరెక్టర్ కే.నిఖిల్ ప్రారంభించారు. ప్రజలందరూ ఆర్థిక అక్షరాస్యత పెంపొందించుకోవాలని, ఆర్థిక వ్యవహారాలు, రిజర్వ్ బ్యాంక్ గుర్తించిన ఆర్థిక సంస్థల ద్వారా చేయాలని కోరారు. ఈ ఆర్థిక సంస్థలలో ఆర్థిక మోసాలు జరిగితే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్ మెన్ ద్వారా పరిష్కారం పొందవచ్చున్నారు.

# గ్రామాలలో సమస్యలను పరిష్కరించాలి

*హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ అన్నారు. హుజూర్‌నగర్‌సిపిఎం కార్యాలయంలో మంగళవారం చింతకుంట్ల వీరయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేసవికాలం సమీపించడంతో అనేక గ్రామాలలో నీటి ఎద్దడి మొదలైందని సాగునీరు కోసం చెరువులు, కుంటలు నింపాలని కోరారు. అనేకచోట్ల బోర్లు పనిచేయక గ్రామాలలో మంచినీరు దొరకడం లేదని అదికారులు మంచి నీటిని సరఫరా చేయాలని కోరారు. సర్పంచ్‌ల పాలన ముగియడంతో గ్రామాలలో పారిశుద్ధ్యం, వీధిలైట్లు వంటి సమస్యలు పెరిగాయని వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. గ్రామాలలో వీధి కుక్కల బెడద పెరిగిందని వాటిని నివారించే చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే కార్మిక, కర్షక, కూలీవర్గాల న్యాయమైన డిమాండ్ల సాధనకై ఈనెల 16న జరిగే గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు చందాల భిక్షం, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, ఎస్‌కె.ఖాసిం, రాములు పాల్గొన్నారు.

# బెల్లం వ్యాపారి అరెస్ట్

**- రిమాండ్‌కు తరలింపు**

*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*



తెలంగాణ ప్రాంతానికి బెల్లం, పటికలను సరఫరా చేసే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చిత్తూరుకు చెందిన బెల్లం వ్యాపారి దోమ నాగరాజునాయుడును అరెస్ట్ చేసినట్లు హుజూర్‌నగర్ ఎక్సైజ్ సిఐ నాగార్జునరెడ్డి తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంలో చిత్తూరు ప్రాంతం నుంచి తెలంగాణకు 3000 కేజీల బెల్లం, 50కేజీల పటిక తరలిస్తుండగా ఏపికి చెందిన లారీ, డ్రైవర్ గంజి కాలేబ్‌ను అరెస్ట్ చేయడం జరిగిందని, సదరు కేసులో ప్రధాన నిందితుడైన దోమ నాగరాజునాయుడును అరెస్ట్ చేసేందుకు ఎక్సైజ్ ప్రత్యేక టీంను పంపించి అతనిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. అరెస్ట్ చేసిన నాగరాజునాయుడుపై ఎన్నో బెల్లం తరలించిన పెండింగ్ కేసులు ఉండటంతో ప్రత్యేక సిబ్బందిని పంపించి నిందితుడిని అరెస్ట్ చేసి హుజూర్‌నగర్ కోర్టులో ప్రవేశ పెట్టగా అతనిని రిమాండ్ చేయడం జరిగిందన్నారు. ఈ అరెస్ట్ చేసిన బృందంలో ఎస్ఐల జగన్‌మోహన్‌రెడ్డి, వెంకన్న, సిబ్బంది రవి, నాగరాజు, నరేష్ పాల్గొన్నారు.

# హుజూర్‌నగర్ సిఐ చరమందరాజుకు సన్మానం

**- సిఐని సన్మానించిన పలు పార్టీల నాయకులు**

**హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త ;**హుజూర్‌నగర్ సిఐగా బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించిన సిఐ జి.చరమందరాజును పలు పార్టీల నాయకులు, ప్రముఖులు ఆహ్వానం పలికి శాలువాలు, పూల మాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి.అజీజ్‌పాషా, జక్కుల మల్లయ్య, అబ్దుల్ మజీద్, సమ్మెట సుబ్బరాజు, కోల మట్టయ్య, లచ్చుమల్ల నాగేశ్వరరావు, జంజిరాల సైదులు, బిజెపి నాయకులు కొండా హరీష్‌గౌడ్, తొండల నాగరాజుగౌడ్, తెలంగాణ జనసమితి యువజన సరఘం నాయకులు ఎస్.భిక్షంనాయక్, ఆక్సిజన్ హాస్పటల్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్ మాలోతు రవీందర్‌నాయక్, రెయిన్‌బో ప్లెక్సీ ప్రింటర్స్ డైరెక్టర్ గుగులోతు సంతోష్ నాయక్ తదితరులున్నారు.



# బిజెపి ప్రభుత్వం రైతుల అక్రమ అరెస్టులను ఆపాలి

-- ఎడ్ల బండ్లతో రాస్తారోకో చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

*ఓదెల, ప్రభాత వార్త:*

ఓదెల మండలం కొలనూర్ గ్రామంలో రైల్వే గేటు వద్ద ఎడ్ల బండిని రోడ్డు మీద పెట్టి ఆర్టీసి బస్‌ను ఆపి కాంగ్రెస్ పార్టీ నాయకులు రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.... గత మూడు రోజులుగా ఢీల్లిలో జంతర్ మంతర్ వద్ద జాతీయ రైతు సంఘాల ఆధ్వర్యంలో స్వామినాథన్ కమీషన్ ప్రకారం రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలేక రైతన్నలు పురుగుల మందే పెరుగన్నామవుతుందని, రైతు పంటేస్తే అప్పులు మిగిలుతున్నాయని అని కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు రైతులకు ఎక్కడ అన్యాయం జరగకుండా రైతు కండ్లలో ఆనందం నింపే విధంగా పరిపాలన కొనసాగించారని వారు అన్నారు. కాంగ్రెస్ అధికారం కోల్పోయిన తర్వాత ఇప్పుడున్న బిజెపి కేంద్ర ప్రభుత్వం రైతులను పట్టించుకోకుండా రైతులు వినియోగించే ఎరువులకు భారీ రేట్లు పెంచి రైతులకు గిట్టుబాటు ధర లేకుండా నిండా ముంచింది బిజెపి ప్రభుత్వమే అని వారన్నారు. కాంగ్రెస్ కాబోయే ప్రధానమంత్రి రాహుల్ గాంధీ సైతం మూడు రోజుల నుంచి హర్యానా, పంజాబ్ రైతులు ఢీల్లికి చేరుకోకుండా రోడ్లను తవ్వి ఇనుప కంచెలు పెట్టి అడ్డుకుని ఢిల్లీకి చేరుకున్న రైతులందరికి అక్రమంగా అరెస్టు చేసి కేసులు బనాయించి ఆ కేసులను వెంటనే ఎత్తివేయాలని రాహుల్ గాంధీ కోరారు. రైతులు మనో



ధైర్యంగా ఉండాలని కేంద్రంలో రాబోయేది ఇందిరమ్మ రాజ్యం అని ధీమా వ్యక్తం చేశారు. రైతులకు అన్యాయం జరిగే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని చెప్పినందుకు రాహుల్ గాంధీకి రైతుల పక్షాన అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు. ఢీల్లీలో ఇక్కడి రైతులందరూ అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దపల్లి మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, పోత్కపల్లి సహకార సంఘం మాజీ చైర్మన్ గోపు నారాయణ రెడ్డి, కాసరపు ఐలయ్య, మాజీ సర్పంచ్ మరవేని రామస్వామి, బొంగోని రాజయ్య గౌడ్, నాయకులు కె. శ్రీనివాస్, జంగ మహేష్, శ్రీకాంత్, ఐలయ్య, పున్నారెడ్డి, లింగయ్య, రాములు, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రవీంద్రా రెడ్డి, శ్రీకాంత్, అరవింద్, కిట్టస్వామి తదితరులు పాల్గొన్నారు.

## గుడిపేట లో సిసి రోడ్డు నిర్మాణ పనులపై గ్రామస్థుల అభ్యంతరం

*మల్యాల, ప్రభాత వార్త:*

మల్యాల మండలం గుడిపేట గ్రామంలో హనుమాన్ల గుడి నుండి ప్రారంభించిన సిసి రోడ్డు పనులను గ్రామస్థులు అభ్యంతరం తెలుపుతున్నారు. ఈ దారిలో ప్రతి సంవత్సరం వర్షాకాలం నడుములోతు ఒర్రె నీరు ప్రవాహం వల్ల ఇప్పటికే ఇరువైపులా ఉన్న ఇండ్ల ప్రజలు అవస్థలు పడుతున్నామని, ప్రస్తుతం ఎటువంటి డ్రైనేజీలను నిర్మించకుండా నేరుగా సిసి రోడ్డు వేయడం వల్ల ఒర్రె నీటి ప్రవాహం వల్ల అది కొట్టుకుపోయే ప్రమాదం ఉందని పలువురు గ్రామస్థులు మంగళవారం పనులను అడ్డుకున్నారు. ప్రజలకు సౌకర్యం కలిగే విధంగా డ్రైనేజీలను నిర్మాణం చేపట్టిన అనంతరం సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని గ్రామానికి చెందిన గోనే పరశురాం ఇంజనీరింగ్ అధికారులను కోరారు. గుత్తేదారు ఏకపక్షంగా తమ ఇండ్ల ముందు కందకాలను తవ్వి ఇబ్బందులకు గురి చేస్తున్నారని, సిసి రోడ్డు పనులు చేపట్టడం పట్ల ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా డ్రైనేజీ నిర్మాణం చేపట్టి సిసి రోడ్డు వేయాలని వారు అధికారులు కోరారు.

## రేషన్ షాప్‌లకు చేరిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బ్యానర్లు

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*




కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో కూడిన ఫెక్సీ బ్యానర్లు గంభీరావుపేట మండలంలోని పలు రేషన్ షాప్ డీలర్లకు అందాయి. మండలంలోని ప్రతి నెల ఉచిత బియ్యం పంపిణీ చేసే రేషన్ షాప్‌లకు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో కూడిన బ్యానర్లు మండలంలోని 29 రేషన్ షాప్‌లకు చేరుకున్నాయి. గత పదేళ్లలో రేషన్ షాప్‌ల ద్వారా సబ్సిడి బియ్యం అందిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఫ్లెక్సీతో కూడిన బ్యానర్లు, రాష్ట్రంలోని ప్రభుత్వ మార్పుతో రేషన్ షాప్‌ల ద్వారా ఆయా ప్రభుత్వాలు అందించే సబ్సిడి బియ్యం బ్యానర్లు ఇక నుంచి కనిపించనున్నాయి.

## వాట్సప్ గ్రూపుల్లో కిడ్నాప్ వదంతులు సృష్టిస్తే కఠిన చర్యలు

చిగురుమామిడి ఎస్సై బండి రాజేష్

*చిగురుమామిడి, ప్రభాతవార్త*



సోషల్ మీడియాలైన వాట్సప్, ఫేస్‌బుక్‌తో బాటు ఇతర సామాజిక మాధ్యమాల్లో చిన్న పిల్లలను కిడ్నాప్ చేశారనే వదంతులు గానీ ఆధారాలు లేని అసత్యపు సమాచారాలు, తప్పుడు పోస్టులు చేసి ప్రజలను భయభ్రాంతులకు, అయోమయానికి గురి చేసినట్లు రుజువైతే వారిని గుర్తించి వారిపై చట్ట ప్రకారంగా కఠిన చర్యలు తీసుకుంటామని చిగురుమామిడి పోలీస్ శాఖ హెచ్చరిస్తున్నట్లు ఎస్సై బండి రాజేష్ మంగళవారం రోజున విలేకలు సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ చిగురుమామిడి మండలలంలో ఒప్పటి వరకు ఎలాంటి కిడ్నాప్ ప్రయత్నాలు జరగలేదని, ప్రజలు పుకార్లు నమ్మవద్దని, ఒకవేళ ఎవరైనా మీ గ్రామంలో అనుమానితులు కనిపిస్తే వెంటనే అట్టి సమాచారాన్ని పోలీస్ స్టేషన్‌కు గానీ లేదా 100కు గానీ డయల్ చేసి సమాచారం ఇస్తే తక్షణమే స్పందిస్తామని, ప్రజల భద్రతే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తమని ఎస్సై బండి రాజేష్ అంటున్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన అజ్మతుల్లా

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రానకి చెందిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అజ్మతుల్లా హుస్సేని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సోమవారం రాత్రి మర్యాదపూర్వకంగా కలిశారు. ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందచేసి శాలువాతో సన్మానించారు. వక్ఫ్ బోర్డు చైర్మన్‌గా అజ్మతుల్లా హుస్సేనిని నియమించాలని ప్రభుత్వం ప్రకటించడంతో సీఎంను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థి దశ నుండి అజ్మతుల్లా ఉమ్మడి రాష్ట్రంలో ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడిగా పనిచేశారు. కాంగ్రెస్ విభాగంలో కీలకనేతగా పార్టీకి సేవలందించారు.

# వేములవాడ వార్త

## అదుపు తప్పి ట్రాక్టర్ బోల్తా

-- ఇద్దరి యువకులకు తీవ్ర గాయాలు

*వేములవాడ రూరల్, ప్రభాత వార్త:*



అదుపు తప్పి ట్రాక్టర్ బోల్తా పడిన సంఘటనలో ఇద్దరి యువకులకు తీవ్ర గాయాలు అయిన సంఘటన వేములవాడ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.... హనుమాజీ పేట - ఏనుగంటి గ్రామాల మధ్యలో ఏనుగంటి గ్రామానికి చెందిన ఏనుగుల గణేష్, నేరేళ్ళ అజయ్ అనే ఇద్దరు యువకులు ట్రాక్టర్ నడుపుకుంటూ ప్రయాణిస్తున్నారు. కాగా ఉన్నట్టు ఉండి ట్రాక్టర్ అదుపు తప్పగా ఇద్దరు యువకులకి తీవ్ర గాయాలు అయ్యాయి. గమనించిన చుట్టుపక్కల ప్రజలు వారిని ఆసుపత్రికి తరలించారు.

## జాతీయ రహదారి భూసేకరణపై సమావేశం

*ముత్తారం, ప్రభాతవార్త.*



ముత్తారం మండలం ఓడేడు గ్రామంలో జాతీయ రహదారి నెంబర్ 163జి నిర్మాణం కోసం చేస్తున్న భూసేకరణలో భాగంగా మంథని ఆర్డీఓ వి.హనుమ నాయక్ మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. ఓడేడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఓడేడు గ్రామంలో భూసేకరణకు సంబంధించి, అవార్డు విచారణ చేపట్టారు. ఈ సమావేశంలో భూమికి నష్టపరిహారం ఆర్ఎఫ్‌టిఎన్ఎ ఆర్ఆర్ 2013 చట్టం ప్రకారం చెల్లించడం జరుగుతుందని ఆర్డీఓ తెలిపారు. సమావేశంలో రైతులు అడిగిన ప్రశ్నలకు ఆర్డిఓ సమాధానం చెప్పారు. జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా చేపట్టే భూసేకరణకు రైతులు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో తహశీల్దార్ పి.సుమన్, మాజీ సర్పంచ్ బక్కారావు, ఎంపిటిసి కిషన్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ భవానీ ప్రసాద్, ఆర్ఐ శ్రీధర్, భూనిర్వాసితులు, ప్రజలు పాల్గొన్నారు.

## ముత్తారం తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన పి.సుమన్

*ముత్తారం, ప్రభాతవార్త.*



ముత్తారం నూతన తహశీల్దార్‌గా పి.సుమన్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. సోమవారం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఉత్తర్వుల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుంచి బదిలీపై ముత్తారం మండలానికి వచ్చారు. ఇక్కడ పని చేసిన బండి రాజేశ్వరీని కలెక్టరేట్‌లోని ఇ సెక్షన్ సూపరింటెండెంట్‌గా బదిలీ చేయడంతో ఆమె స్థానంలో పి.సుమన్‌కు తహశీల్దార్ బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు ఆయన తహశీల్దార్‌గా బాధ్యతలను స్వీకరించారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన నిలయాలు

### రూ. 70వేలు విలువైన కంప్యూటర్, ప్రింటర్, సిసి కెమెరాల వితరణ

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:*

చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో గత 18 ఏళ్ళుగా పలువురు యువకులు స్వచ్ఛందంగా నిర్వహిస్తున్న గుండ్రాంపల్లి గ్రంథాలయం మరియు సమాచార కేంద్ర (గ్లిక్)లో పాఠశాల సౌకర్యార్థం ఆగ్రామానికి చెందిన ప్రవాస భారతీయుడు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ నక్కెర్తి రామాచారి తన తల్లిదండ్రులు నక్కెర్తి లక్ష్మినారాయణ సత్తమ్మల జ్ఞాపకార్థం సమకూర్చిన రూ. 70వేల విలువైన కంప్యూటర్ ప్రింటర్, సిసి కెమెరాలను తన సోదరుడు మలిదశ తెలంగాణ ఉద్యమనేత నక్కెర్తి శ్రీనివాసచారి, సోమిరెడ్డిల చేతుల మీదుగా మంగళవారం గ్రంథాలయ వ్యవస్థాపకుడు అధ్యక్షుడు అనుముల శ్రీనివాస్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన నిలయాలన్నారు. గుండ్రాంపల్లి గ్రంథాలయం స్ఫూర్తితో పలు గ్రామాల్లో గ్రంథాలయాల ఏర్పాటు చేయడం అభినంద నీయమన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రానున్న పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రంథాల



అధ్యక్షులు సభ్యులు దాత శ్రీనివాసచారికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా గ్రంథాలయ అభివృద్ధికి తోడ్పాటునందించేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. ఈకార్యక్రమంలో గ్రంథాలయ సభ్యులు వెల్లంకి లక్ష్మణచారి, అంతటి శివలింగం , గోపగోని శ్రీనివాస్, నాయకులు దుబ్బ కుమార స్వామి, బొడిగె బాలరాజు, దోర్నాల రామచంద్రం, బత్తుల వెంకటేశం, గరిషె చిట్టిబాబు, నక్కెర్తి అంజయ్యచారి, వెల్లంకి విజయకుమార్, బొడిగె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఛలో నల్లగొండ బహిరంగ సభకు తరలిన బిఆర్ఎస్ శ్రేణులు



*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:*

కృష్ణానది జలాల పరిరక్షణ కోసం నల్లగొండలో బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నాయకత్వంలో మంగళవారం నిర్వహించిన ఛలో నల్లగొండ బహిరంగ సభకు చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ శ్రేణులు, రైతులు తరలివెళ్ళారు. ఈ సందర్భంగా మలిదశ తెలంగాణ ఉద్యమ నేత, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లపు బుద్ధుడు మాట్లాడుతూ కృష్ణానది కింద ఉన్న ప్రాజెక్టులు కెఆర్ఎంబికి అప్పగించడం మంచిది కాదని, దానివల్ల తెలంగాణ ఎడారిగా మారుతుందన్నారు. దీంతో ఉమ్మడి నల్లగొండ జిల్లా రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. కరెంటుకు కూడా ఇబ్బందులు ఎదురవుతాయని మన నీళ్ళు మన హక్కుల సాధన కోసం మరో పోరాటానికి సిద్ధం కావాలని కోరారు. నల్లగొండ కెసిఆర్ సభకి పోటెత్తుదాం. కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను తిప్పకొడదాం, జై తెలంగాణ అంటూ నినాదాలు చేస్తూ తరలివెళ్ళారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు రూపని యాదయ్య, రూపని లక్ష్మయ్య, మర్రి భద్రయ్య, బోయ స్వామి, రూపని నరసింహ, ఈదుల ప్రవీణ్, నరసింహ, యాదయ్య, శ్రీను, రాంబాబు, రామకృష్ణ, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు భక్తి భావం కలిగి ఉండాలి

### టిపిసిసి నాయకులు దైవం రవీందర్

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:*

ప్రతీ ఒక్కరు భక్తిభావం కలిగి ఉండాలని టిపిసిసి నాయకుడు దైద రవీందర్ అన్నారు. చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శిరసు ముత్యాలు తన స్వగృహంలో మంగళ వారం నిర్వహించిన శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంలో ఆయన పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఎల్లమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో పాడి పంటలు అభివృద్ధి చెందాలని, ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు బోయపల్లి వెంకన్న, ఉపసర్పంచ్ ఆవుల రమేష్, మాజీ



ఉపసర్పంచ్ రుద్రారావు శ్రీను, సీనియర్ నాయకులు వరికుప్పల మైసయ్య, రుద్రారపు లక్ష్మణ్, ఆరెగూడెం గ్రామశాఖ వర్కింగ్ ప్రసిడెంట్ నాగంపల్లి కిషోర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## యునివర్సిటీలో చెలరేగిన మంటలు

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*



గుర్తు తెలియని వ్యక్తుల కారణంగా యునివర్సిటీ ఆవరణలో మంటలు చెలరేగాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మహాత్మాగాంధి యునివర్సిటీలో సోమవారం సాయంత్రం యునివర్సిటీ ఆవరణలో ఉన్న మెస్ పరిసరాలలో గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు అంటించడంతో మొత్తం ప్రాంగణంలోని దాదాపు 15 ఎకరాలలో ఉన్న చెట్లు పూర్తిగా మంటల్లో కాలిపోయాయి. వేసవి కాలం సమీపిస్తున్నందున ఇటువంటి ప్రమాదాలు పునరావతం కాకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్త పడాలని, తగిన చర్యలు తీసుకోవాలని లేదంటే జీవ వైవిధ్యం, పర్యావరణం దెబ్బ తింటుందని కొందరు విద్యార్థులు కోరారు. ఇలాంటి చర్యకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఆర్‌డిఓ,అధికారులు

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*

ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఈ నెల 14 నుండి 21 వరకు జరుగనున్న వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను కట్టుదిట్టంగా నిర్వహించడంతో పాటు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా చూడాలని నల్లగొండ ఆర్‌డిఓ ఎన్. రవిఅన్నారు. మంగళవారం జాతర ఏర్పాట్లలో భాగంగా పార్కింగ్ స్థలం, బస్ స్టాండ్, టాయిలెట్లు మరియు గెస్ట్ హౌస్‌లను ఆయన పరిశీలించి అధికారులకు తగు సూచనలను అందజేశారు. ఆయన వెంట నార్కట్‌పల్లి తహశిల్దార్ పద్మ, దేవాలయ కార్యనిర్వహణాధికారి ఎస్. నవీన్, ఆర్ఐ తరుణ్, ఏఈఈ కిరణ్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.



## నలగొండ బహిరంగ సభకు తరలిన మండల బీఆర్ఎస్ నేతలు

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



కృష్ణనది జలాలపై తెలంగాణ హక్కులను కాపాడడం కోసం నల్లగొండలో మాజీ ముఖ్యమంత్రి తలపెట్టిన బహిరంగ సభకు మంగళవారం గంభీరావుపేట మండల బీఆర్ఎస్ నాయకులు తరలివెళ్లారు. పలు గ్రామాల నుండి నాయకులు తెలంగాణ నినాదాలతో సభకు తరలివెళ్లారు. నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావుతో పాటు మండలానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు తరలివెళ్లిన వారిలో ఉన్నారు.

## నల్లగొండకు బయలుదేరిన బిఆర్ఎస్ నాయకులు

*చిట్యాల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:*

కృష్ణ నీటి సమస్యపై నల్లగొండలో తలపెట్టిన ఛలో నల్లగొండ కార్యక్రమానికి చిట్యాల పట్టణ బిఆర్ఎస్ నాయకులు తరలి వెళ్ళారు. నల్లగొండకు వెళ్ళిన వారిలో మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య యాదవ్, వైస్ చైర్మన్ కె. లింగస్వామి, కౌన్సిలర్ శేపూరి రవీందర్, సింగిల్ విండో వైస్ చైర్మన్ మెండేసైదులు, పార్టీ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య గౌడ్, నాయ కులు జిట్ట బొందయ్య, జమాండ్ల శ్రీనివాస్‌రెడ్డి, కెనాల్ శ్రీను, తదితరులు ఉన్నారు.

## నూతన కమీషనర్‌గా వీరేందర్

*చిట్యాల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:*

చిట్యాల మున్సిపాలిటీ కమీషనర్‌గా పి. వీరేందర్ బదిలీపై వచ్చారు. రంగారెడ్డి జిల్లా కొత్తూరు మున్సిపాలిటీ నుండి చిట్యాల మున్సిపాలిటీకి వచ్చారు. మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. చిట్యాల మున్సిపల్ కమీషనర్ రామ్‌దుర్గారెడ్డి సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపాలిటీ బదిలీపై వెళ్ళారు.

## సమ్మె గోడ పత్రిక ఆవిష్కరణ

*కేతేపల్లి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:*



కేతేపల్లిలో సమ్మె గోడ పత్రికలను సిఐటియు మండల కన్వీనర్ ఆదిమల్ల సుధీర్ కార్మికులు బొజ్జ ఎల్లయ్య, ఆశీర్వాదం, జ్యోతి, శోభ, అమృతయ్య, భద్రయ్య, లింగయ్య, జానయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## ఊరూరా స్వాగత తోరణాలు

### ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*



తెలంగాణ శ్రీశైలంగా విరాజిల్లుతున్న ప్రసిద్ధ శైవ క్షేత్ర ం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థాన వార్షిక బ్రహ్మోత్సవాల స్వాగత తోరణాలను అన్ని ప్రధాన రహదారులపై ఏర్పాటు చేసి స్వాగతం పలుకుతున్నారు దేవస్థానం వారు. ఈ నెల 14 నుండి ప్రారంభం కానున్న ఉత్సవాలలో భాగంగా ప్రధాన ఘట్టాలైన 16వ తేది స్వామి వారి కళ్యాణోత్సవం, 18న అగ్నిగుండాలకు అనేక ప్రాంతాలనుండి ఆశేషంగా భక్తులు తరలి వస్తారు కావున అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ అధికారులు తెలిపారు.

## కౌన్సిలర్ పై దాడిని ముక్తకంఠంతో ఖండించిన చైర్మన్ వ్యతిరేక వర్గం కౌన్సిలర్లు

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణంలోని కౌన్సిలర్ రావికంటి రాజ్ కుమార్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కౌన్సిలర్లు పొనగంటి మల్లయ్య, రాజులు మాట్లాడుతూ సోమవారం రాత్రి పది గంటల సమయంలో ఓ ప్రైవేట్ శుభాకార్యానికి హాజరై బయటికి వస్తున్న తరుణంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు నన్ను బ్రోకర్ గా మారావని, నా పట్ల అసభ్యకరంగా పరుష పదజాలంతో మాట్లాడి దాడి చేశారని అన్నారు. అవిశ్వాస కార్యక్రమ సమయంలో తమకు అనుకూలంగా సహకరించలేదనే అక్కసుతో నాతో గొడవకు దిగాడన్నారు. కౌన్సిలర్ అని కూడా చూడకుండా దుర్భాషలాడి దాడి చేశారని అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. చైర్మన్‌గా కౌన్సిలర్ల స్వేచ్ఛను హరించామని అన్నారు. మా స్వంత నిర్ణయంతో నిన్ను ఇంతకాలం చైర్మన్ గా సహకరించామని, ప్రలోభాలకు లొంగకుండా నమ్మిన సిద్ధాంతం కోసం పని చేస్తున్నామని ఆయన తెలిపారు. గౌరవాన్ని కాపాడుకోవాలని ఇలాంటి సంఘటనలు మళ్ళీ పునరావృతం అయితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కౌన్సిలర్ పై దాడిని మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు వ్యతిరేక వర్గం కౌన్సిలర్లు ముక్తకంఠంతో ఖండించారు. 4 సంవత్సరాలు చేసిన అవినీతి బయటికి వస్తుందని భయపడి ఇలా గొడవకు దిగుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు పావయ్య, మున్సిపల్ చైర్మన్ వ్యతిరేక వర్గం కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులు విటమిన్ ఏ ద్రావణం వేసుకోవాలిప్రసాద్

### జమ్మికుంట ఎంపిపి దొడ్డే మమత ప్రసాద్

జమ్మికుంట, ప్రభాత వార్త:



చిన్నారులు విటమిన్ ఏ ద్రావణం వేసుకోవాలని జమ్మికుంట ఎంపిపి దొడ్డే మమత ప్రసాద్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వ వైద్య, ఆరోగ్య శాఖ ఈనెల 13 నుండి విటమిన్ ఏ ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నది. అందులో భాగంగా వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సన జావేరియా పర్యవేక్షణలో మంగళవారం నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలు అంగన్‌వాడీ కేంద్రాలలో 9 నెలల నుండి ఐదు సంవత్సరాల పిల్లలందరికి విటమిన్ ఏ ద్రావణం ఇవ్వడం జరుగుతుందని, 20వ, 27వ తేదిలలో ఎన్‌డిడి కార్యక్రమం ఉన్నందున ఆ తేదిలలో నిర్వహించబడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ శంకర్ రెడ్డి, అన్ని ఆరోగ్య ఉప కేంద్రాల వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష కోట్లు ఖర్చు పెట్టినా... లక్ష ఎకరాలకు నీరంద లేదు

### కుంగింది కాళేశ్వరం ప్రాజెక్ట్

### కాదుతెలంగాణ ప్రజలనమ్మకం

### - రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి -

### మేడిగడ్డ లక్ష్మీబ్యారేజ్ వద్ద సమీక్ష సమావేశం

### - కాళేశ్వరం ప్రాజెక్ట్ మేడిగడ్డ బ్యారేజీని

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

లక్ష కోట్లు ఖర్చు పెట్టినా... లక్ష ఎకరాలకు నీరంద లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టును ఉద్దేశించిన మాట్లాడారు. మేడిగడ్డ బ్యారేజీలో దెబ్బ తిన్న ఏడో బ్లాక్‌లోని పియర్స్‌ను మంగళవారం సాయంత్రం రోడ్డు మార్గంలో హైదరాబాద్ నుంచి మేడిగడ్డకు చేరుకున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తం కుమార్ రెడ్డి, సీతక్క, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర రావు, సిపిఐ ఫ్లోర్ లీడర్ కూనంనేని సాంబ శివ రావులతో పరిశీలించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగమైన మేడిగడ్డ లక్ష్మీబ్యారేజీలో పిల్లర్లు కుంగిన ప్రాంతాన్ని పరిశీలించి, అక్కడి నుంచి ప్రాజెక్ట్ ఎడవ మైపులోని కాపర్ డ్యాం వద్దకు చేరుకొని పిల్లర్లలో పగిలిన 7వ బ్లాక్ ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం భారీ నీటి పారుదల, ఆయకట్టు అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మేడిగడ్డ లక్ష్మీబ్యారేజ్ వద్ద నిర్వహించిన సమీక్ష సమావేశం కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులతో కలిసి హాజరయ్యారు. మేడిగడ్డ వద్ద మంత్రుల బృందం, ఎమ్మెల్యేలతో కలిసి ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ సుధాకర్ రెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో పాల్గొని, ప్రాజెక్ట్ నిర్మాణానికి అంచనా వ్యయం నిర్మాణానికి జరిగిన ఖర్చు, విద్యుత్ బిల్లు సంవత్సరంలో జరిగిన మెయింటెనెన్స్ ఖర్చులు, ఎన్ని ఎకరాల ఆయకట్టుకు నీరు అందిస్తున్న విషయాలపై భవిష్యత్ కార్యాచరణపై పిపిటి ద్వారా అడిగి తెలుసుకున్నారు. విజిలెన్స్ అధికారుల ద్వారా విజిలెన్స్ ఎంక్వైరీ జరిగిన విధానాన్ని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రూ.97వేల కోట్లు ఖర్చు పెట్టి 98వేల ఎకరాలకు, రూ.2లక్షల కోట్లతో ప్రాజెక్ట్ కడితే 19.63 లక్షల ఎకరాలకు మాత్రమే నీరందించే సామర్థ్యమన్నారు. ప్రతి ఏటా కరెంట్ బిల్లు రూ.10,500 కోట్లు ఖర్చవుతుందని అని అన్నారు. ప్రతి ఏటా బ్యాంక్ రుణాలు, ఇతరత్రా చెల్లింపులకు రూ.25వేల కోట్లు ఖర్చవుతుందని అన్నారు. 2020లో బ్యారేజీకి ముప్పు ఉందని అధికారులు ఎల్‌అండ్‌టికి లేఖ రాసిన పట్టించుకోలేదని అన్నారు. ఎన్నికల ముందు ఇష్యూ అవుతుందని, నీళ్లు ఖాళీ చేశారని, బ్యారేజీలో నీళ్లు నింపితే అసలు బాగోతం బయట పడుతుందని అన్నారు. కుంగిన మేడిగడ్డను ఎవరూ చూడకుండా కెసిఆర్ కప్పి పుచ్చారని, ఈసీ అనుమతిపొంది రాహుల్ గాంధీ, తాను గతంలో మేడిగడ్డను పరిశీలించామని, జరిగిన అవకతవకలపై నీటిపారుదల శాఖ మంత్రిని విచారణకు ఆదేశించామని, కాళేశ్వరం నిర్మాణం, నిర్వహణలో భారీగా లోపాలు ఉన్నాయని విజిలెన్స్ కమిటీ చెప్పించిందని అన్నారు. రీడిజైన్ పేరుతో కాళేశ్వరం చేవట్టి భారీగా అవినీతికి పాల్పడ్డారని అన్నారు. తన బండారం బయట పడుతుందని మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ గ్రహించారని, అవినీతి బయట పడకుండా ప్రజల దృష్టి మళ్లించేందుకే నల్గొండలో సభ పెట్టారని అన్నారు. వేల కోట్లతో నిర్మించిన ప్రాజెక్ట్ కుంగితే చిన్న విషయంగా మాట్లాడుతున్నారని, కుంగింది కాళేశ్వరం ప్రాజెక్ట్ కాదని, తెలంగాణ ప్రజల నమ్మకమని అన్నారు. మేడిగడ్డపై సిబిఐ కంటే ఉన్నతమైన విచారణ కోరామని, న్యాయస్థానాలపై భాజాపా నేతలకు నమ్మకం లేదా అని, సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని మేం భావించామని, సిబిఐ విచారణ జరిపించి కెసిఆర్‌ను రక్షించాలని చూస్తున్నారని, ప్రాజెక్ట్ సందర్శనకు భాజాపా ఎమ్మెల్యేలు ఎందుకు రాలేదని అన్నారు. వరంగల్‌కు వచ్చిన కిషన్ రెడ్డి ఇక్కడికి ఎందుకు రాలేదని, సాంకేతిక నిపుణులతో చర్చించాకే మేడిగ్డ పునర్నిర్మాణంపై మా నిర్ణయం చెప్తామని అన్నారు. అక్రమాలకు పాల్పడ్డ బాధ్యులపై విచారణ కొనసాగుతోందని, అవసరమైతే రెవెన్యూ యాక్ట్‌తో సొమ్ము రికవరీ చేయిస్తామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు.



## మృతుని కుటుంబానికి హిజ్రా ఆర్థిక సహాయం

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన దుకిరే రాజు గత నెల రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా తన మిత్రుని ద్వారా సమాచారం అందుకున్న మండలంలోని ఘన్ముకుల గ్రామానికి చెందిన హిజ్రా మంగళవారం బాధితుని కుటుంబాన్ని పరామర్శించి మృతికి గల కారణాలను తెలుసుకుని ప్రగాఢ సానుభూతి తెలిపారు. తన వంతుగా మృతుని కుటుంబ సభ్యులకు ఐదు వేలు ఆర్థిక సహాయం అందించి తన ఉదారతను చాటుకుని మండలంలో ఆదర్శంగా నిలిచారు.

## మోటార్ సైకిల్ ఢీ.. యువకుడి మృతి..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



హుజురాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెంచికల్‌పేట గ్రామ సమీపాన మంగళవారం రాత్రి ఇదే గ్రామానికి చెందిన ఎలిమి పవన్ (25) పర్కాల క్రాస్‌రోడ్డు వద్ద బస్సు దిగి గ్రామంలోకి నడుచుకుంటూ వెళ్తుండగా ఆ వెనుకాలే అతి వేగంతో వచ్చిన మోటర్ సైకిల్ పవన్‌ను ఢీ కొట్టడంతో పవన్ తీవ్ర గాయాలపాలై స్పృహ కోల్పోయాడు. వైద్యం కోసం హైద్రాబాద్‌కు తరలిస్తుండగా మార్గ మధ్యంలో మృతి చెందినట్లు హుజురాబాద్ పోలీసులు తెలిపారు. పవన్ తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఢీ కొట్టిన వాహనదారుడు వరంగల్ పట్టణ దేశాయిపేట ప్రాంతానికి చెందిన రమేష్‌బాబు అని పోలీసులు తెలిపారు.

## చిగురుమామిడి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా మధుసూదన్

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బాన మధుసూదన్ మంగళవారం రోజున విధుల్లో చేరి బాధ్యతలు స్వీకరించారు. కోహెడ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పని చేసిన వీరు బదిలీపై చిగురుమామిడి మండలానికి వచ్చారు. ఇక్కడ డిప్యుటేషన్‌పై ఇన్ని రోజులు పనిచేసిన ఎంపిడీఓ మామిడిపల్లి నర్సయ్య మానకొండూర్ మండలానికు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఎంపిడీఓ మధుసూదన్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన అందరికి అందేలా కృషి చేస్తానన్నారు. మండల పరిషత్ సూపరింటెండెంట్ ఎండీ ఖాజామొయినొద్దిన్, సిబ్బంది స్వరూపరాణి, హజ్మత్, పంచాయితీ కార్యదర్శులు తదితరులు నూతన ఎంపిడీఓకు స్వాగతం పలికి అభినందించారు.

## ఘనంగా హనుమాచాలీసా పారాయణములు

మేళ్లచెరువు ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామిఆలయంలో మంగళవారం సందర్భంగా హనుమాచాలీసా పారాయణములు, సింధూరంతో అలంకరణలు, తమలపాకులతో అర్చనలు, అభిషేకములు, హారతులు, అన్నప్రసాదవితరణ, గుడిసేవలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ శెట్టి రాజ్‌కుమార్, సుద ర్శనం మోహనకృష్ణమాచార్యులు, కృష్ణప్రసాద్‌తోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మేడిగడ్డ బ్యారేజీ పై నుండి కింది వరకు కూలిపోయింది

- కాళేశ్వరం ప్రాజెక్టుతో ఎవరికి ఉపయోగం లేదు
- లక్షకోట్ల ప్రజాధనం అవినీతి పరుల మయం
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



మంథని - ప్రభాతవార్త

మేడిగడ్డ ప్రాజెక్టు పూర్తిగా అవినీతిమయంగా మారటంతో పాటు నాసిరకం పనులు జరుగటంతో మేడిగడ్డ బ్యారేజీపైనుండి కింది పునాదుల వరకు కూలిపోయిందని లక్షల కోట్ల ప్రజాదనం అవినీతి పరుల మయం అయిందని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం మేడిగడ్డ బ్యారేజీ సందర్శనకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మం త్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తిగా అవినీతి మయంగా మారిందని దీనివలన ఒక్క ఎకరాకు కూడా సాగునీరు సక్రమంగా అందటం లేదన్నారు. ఈ ప్రాజెక్టుకు ప్రతి సంవత్సరం రూ.25వేల కోట్ల విద్యుత్ బిల్లులు చెల్లించాల్సి ఉంటుందని ఈ ప్రాజెక్టు పూర్తి కావటానికి రూ.2.50లక్షల కోట్ల వ్యయం ఖర్చుఅవుతుందని ఇంజనీరింగ్ అదికారులు అంచనాలు వేశారని అంత ఖర్చుచేసినా కేవలం 19లక్షల 63వేల ఎకరాలకు మాత్రమే సాగునీరు అందించటానికి దీనికి సామర్థ్యం ఉందన్నారు. గత ముఖ్యమంత్రి కాళేశ్వరం ప్రాజెక్టు ద్వార కోటి ఎకరాలకు సాగునీరు అందిసా్తమి తప ్పడు ప్రచారాలు చేసి ప్రజలను మోసం చేశాడని ఆయన అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పైన తాము అసెంబ్లీలో శ్వేత పత్రం విడుదల చేస్తామని దీనిపైన చర్చింటానికి ప్రతిపక్ష నాయకుడు కెసిఆర్ అసెంబ్లీకి రావటానికి భయపడుతున్నాడని ఆయనన అన్నారు. దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి కాళేశ్వరం ప్రాజెక్టుపైన చర్చించాలన్నారు. మేడిగడ్డ బ్యారేజీపైన నేషనల్ డ్యాం సేఫ్టీ అధికారులు ఇచ్చిన నివేదకల్లో గద ప్రభుత్వ తప్పిదాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని ఆయన అన్నారు. తాము జరరిపించిన విజిలెన్సు విచారణలో పూర్తిగా దోషులు తెలిపోతారని త్వరలోనే దోషులపైన చర్యల ఉంటాయన్నారు.

# హుజురాబాద్ ఏసిపిగా శ్రీనివాస్‌జీ

**రేషన్ బియ్యం దందా.. ఇసుక రవాణా.. గంజాయి.. ఆయన ముందున్న పెను సవాళ్లు..**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ సబ్ డివిజన్ అసిస్టెంట్ పోలీస్ కమీషనర్(ఏసిపి)గా సిహెచ్ శ్రీనివాస్‌జీ నియామకం అయ్యారు. ఇంతకాలంగా పనిచేసిన ఎల్ జీవన్‌రెడ్డి హైద్రాబాద్ డిజిపి కార్యాలయంలో రిపోర్టు చేయవల్సి ఉంది. జిల్లాలో శాంతిభద్రతల విషయంలో హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలో ఎప్పుడు శాంతిభద్రతలు అన్ని వర్గాల ప్రజల సమన్వయంతో ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు అధిక ప్రాధాన్యాతనిస్తారు. ఇక్కడ కొన్ని కొన్ని సార్లు ఎక్కడ, ఎప్పుడు ఏం జరుగుతుందో.. ఊహించరాని విధంగా సంఘటనలు జరుగుతుంటాయి.

సబ్ డివిజన్ పరిధిలోని స్టేషన్‌లలో రాజకీయ పార్టీల నాయకుల జోక్యం అధికంగా ఉంటుందన్న అపవాదులు ఉన్నాయి. ఏదిఏమైనవ ్పటికి కొత్తగా వచ్చిన శ్రీనివాస్‌జీ గతంలో జమ్మికుంట సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా రెండు సంవత్స రాల పైచిలుకు కాలం సమర్ధవంతంగా విధులు నిర్వహించి, శాంతిభద్రతల విషయంలో శభాష్ పోలీస్... అనిపించుకున్నారు. ఆ తదుపరి హుజురాబాద్ పక్కనే ఉన్న ఎల్కతుర్తి, హన్మకొండ పోలీస్ ఠానాలలో విధులు నిర్వర్తించారు. హుజురాబాద్

ప్రాంతంపై మంచి అవగాహన ఉండి, పట్టు కల్గిన పోలీస్ అధికారి కావడంతో ఏసిపి



శ్రీనివాస్‌జీకి లాండ్ అర్డర్ నల్లేరుపై నడకలా.. ఉంటుంది. ఆయన రావడంతో ఈ ప్రాంతానికి పరిచయం ఉన్న సిటిజన్స్ ఆయనకు ముందస్తుగా శుభాకాంక్షలు తెలిపారు.

**ఏసిపి ముందున్న సవాళ్లు..**

గత 10సంవత్స రాల క్రితం ఉన్న హుజురాబాద్ ప్రాంతానికి ఇప్పుడున్న హుజురాబాద్ ప్రాంతంలో కాలానుగుణంగా అనేక మార్పులు వచ్చాయి. ఒకనాడు గంజాయి అంటేనే... అసహించుకునే ఈ ప్రాంత యువత ఇప్పుడు ఆ గంజాయి ఇప్పుడు మత్తులో తూలిపోతున్నారు. గంజాయి హుజురాబాద్ ప్రాంతానికి ఎక్కడ నుండి దిగుమతి అవుతున్నదో అరికట్టవల్సి న బాధ్యత కొత్త పోలీస్ అధికారి ముందు సవాల్ విసురుతున్నది. రెం ం డో వ సమస్యగా కరీంనగర్ జిల్లా అంటేనే హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలో ప్రభుత్వ రేషన్ బియ్యం దందా.. మూడు పువ్వులు, ఆరు కాయలుగా విరాజిల్లుతుంది. రేషన్ బియ్యం దందా నిర్వహించేవారు 80శాతం వైట్ కాలర్స్ పెద్దలు కావడంతో.. పోలీసుల జోక్యం అంతంతమాత్రంగా ఉండిపోతున్నది. ఇటీవల నాలుగు చోట్ల ఈ ప్రాంత పోలీసులు సుమారు 6టన్నుల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారంటే.. ఏ స్థాయిలో రేషన్ బియ్యం దందా

జరుగుతున్నదో.. కొత్తగా వచ్చే అధికారి దృష్టి సారించవల్సి ఉంది.

మూడోవ సమస్యగా జమ్మికుంట, హుజురాబాద్, వీణవంక మండలాల పరిధిలో నిరుద్యోగులైన విద్యావంతులు దళితబంధు పథకం కింద కొంత మంది యువత ఇళ్లు, పంట పొలాలు కుదువపెట్టి.. ప్రైవేట్ ఫైనాన్స్ ల ద్వారా ట్రాక్టర్లు కొనుగోళ్లు చేసి, మానేరు పరివాహక ప్రాంతాల నుండి రోజుకు 1 నుండి 3 ట్రిప్పుల ఇసుక తీసుకువచ్చి అవసరమున్న పేద, మధ్య తరగతి కుటుంబాల వారికి అవసరానికి అమ్ముకుని, వారి కుటుంబాలను పోషించుకుంటూ బ్యాంకుల్లో ఈఎంఐలు చెల్లిస్తున్నారు. దీనికి కొంత మంది పోలీస్ అధికారులు, కింది సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది ఇసుక అమ్ముకునే ఆ నిరుద్యోగ యువతను అందినంత పీల్చి పిప్పిచేస్తున్నారు. వారికి చట్టపరంగా మార్గం చూపించవల్సి ఉంది. ఈ సబ్ డివిజన్ పరిదిలో మూడు రైల్వే స్టేషన్‌లు, జమ్మికుంట, ఉప్పల్, బిజిగిరిషరీఫ్ ఉండడంతో రైలు మార్గాల ద్వారా డ్రగ్స్ దందా సరఫరా జరుగుతుందన్న ఆరోపణలు ఉన్నాయి. కొత్త ఏసిపి రానున్న మూడు మాసాలలో ఈ సమస్యలను యుద్ధ ప్రాతి పదికన పరిష్కరించవల్సి న ఈ సమస్యలపై సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.




# విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయాలి

**పదవ తరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి**

**విద్యార్థులకు దైర్యాన్ని భరోసా కల్పించాలి**

**విద్యార్థులను దత్తత తీసుకోవాలి**

**జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



పదవ తరగతి చదువుతున్న వి ద్యార్థులకు ధైర్యాన్ని, భరోసాను కల్పిస్తూ నాణ్యమైన విద్యాభోధన అందిస్తూ వారి ఉన్నతికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష అన్నారు. మంగళవారం సాయంత్రం ఐడివోసి సమావేశ మందిరంలో ప్రభుత్వ,జిల్లా పరిషత్,మోడల్ స్కూల్,కెజిబివి తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాలల ప్రధానోపాద్యాయులు,ప్రత్యేక అధికారులతో పదవ తరగతి వార్షిక పరీక్షల సన్నద్ధంపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ద కనబరచి భరోసా కల్పించి పరీక్షలకు సన్నద్ధం చేయాలని అన్నారు.వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాద్యాయ వర్గం కృషిచేయాలని పాఠశాలలోని ఉపాధ్యాయులు విద్యార్థులను దత్తత తీసుకొని చదివించాలని తెలిపారు.తొలుత విద్యార్థి యొక్క సైకాలజీ తెలుసుకొని ఆ విద్యార్థిని చదువు వైపు కల్పించాలని సూచించారు.విద్యార్థులను స్వంత పిల్లల్లా చూడాలని,వారిపై ప్రత్యేక శ్రద్ద కనబరచాలని అన్నారు.వచ్చే నెలలోగా చదువులో వెనుకబడిన విద్యార్థులను పరీక్షలకు సన్నద్ద చేయాలని అన్నారు.పాఠశాలలకు సక్రమంగా వెళ్తున్నది లేనిది ఆయా హాస్టల్ వార్డెన్‌లు ప్రధాన ఉపాధ్యాయులను కలిసి చదువు నేర్పించడం పాటు రానున్న ఎన్నికల విధులు,పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని తెలిపారు.విద్యార్థులకు సులభంగా అర్థం అయ్యే రీతిలో బోధించడం,చదివించడం జరగాలని,వారిని ఉన్నత స్థాయికి తీసుకురావాల్సి న బాధ్యత గురువులపై ఉంటుందని తెలిపారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర్ మాట్లాడుతూ పేదవర్గాల పిల్లలు ప్రభుత్వ బడులకు రావడం జరుగుతుందని వారికి మంచి బోధన అందించాలని అన్నారు.ఉపాద్యాయులు బాధ్యతగా విధులు నిర్వహించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాల్సి న బాధ్యత ఉందని అన్నారు.స్వంత పిల్లల్లా చూడాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి జగన్‌మోహన్‌రెడ్డి,జిల్లా బిసి మైనార్టీ సంక్షేమ అధికారి సాయిబాబా,జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి రాజ్‌కుమార్,జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి నీలిమ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ భద్రత పథకం చెక్కు అందించిన ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



పోలీసు భద్ర ్త పథకం పోలీస్ కుటుం బాలకు ఆర్థిక భరోసా క లిగిస్తుందని జగి త్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్ అన్నారు. జగి త్యాల జిల్లా వెల్గటూర్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తూ అనారోగ్యంతో మృతి చెందిన ఎఎస్సై రాజమల్లయ్య కుటుంబానికి జగిత్యాల జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ భద్రత పతకం కింద మంజూరు కాబడిన 7,63,040/- రూపాయల చెక్కును రాజమల్లయ్య భార్యకు అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీసన్‌ప్రీత్‌సింగ్ మాట్లాడుతూ రాజమల్లయ్య కుటుంబానికి పోలీస్ శాఖ తరుపున పూర్తి సహకారం అందిస్తూ వారి కుటుంబానికి భరోసా కల్పిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ అధికారి అమర్నాథ్,సూపరిండెంట్ నయిం పాల్గొన్నారు.